మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 62 | కర్నూలు | బుధవారం 26 మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ఏప్రిల్‌లో మెగా డిఎస్సీ

**మేలో తల్లికి వందనం అమలు**
**కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి**
**2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం**
**రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి**
**ప్రజా సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలి**
**విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలి**
**కెలక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు ఇర్దేశం**




అమరావతి,మార్చి25 (శ్రీచక్ర) :ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు- ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ.. కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అంటూ..ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును






రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,డిజిపి హరీశ్ కుమార్ గుప్తా,వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు,జిల్లా కలెక్టర్లు,తదితరులు సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

# 4వరకు జైల్లోనే వంశీ



విజయవాడ, మార్చి 25(శ్రీచక్ర) గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కోర్టు రిమాండ్ పొడిగించింది. సత్యవర్ధన్ కేసులో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఇక గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో సీఐడీ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఎల్లుండి తీర్పు వెల్లడించే అవకాశం ఉంది. వంశీ బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.వల్లభనేని వంశీకి విజయవాడ కోర్టు రిమాండ్ పొడిగించింది. వచ్చేనెల 4 వరకు రిమాండ్ పొడిగించింది. వంశీతో పాటు మరో నలుగురికి కూడా రిమాండ్ పొడిగించింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అటు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. సీఐడీ కోర్టు తీర్పును ఈ నెల 27కు రిజర్వ్ చేసింది.సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేశారు. గన్నవరం టీడీపీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేశారంటూ వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో వంశీతో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపారు. ఈ కేసులో సత్యవర్ధన్ ఫిర్యాదుతో వంశీ తోపాటు 87 మంది నిందితులపైనా అట్రాసిటీ కేసులు నమోదు చేశారు.ఈ కేసులో వల్లభనేని వంశీని పీటీ వారెంట్‌పై అరెస్టు చేసి గన్నవరం కోర్టులో ఆత్కూరు పోలీసులు హాజరుపరిచారు. విచారణ జరిపిన కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. అనంతరం ఆయనను విజయవాడకు తరలించారు. ప్రస్తుతం సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్టై విజయవాడ జిల్లా జైల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారుగన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులోనూ 11 మందిని పోలీసులు నిందితులుగా గుర్తించారు. వల్లభనేని వంశీ వ్యక్తిగత సహాయకుడు రాజా సహా 11 మందిని వారి ఇళ్ల వద్ద అరెస్ట్ చేశారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో వంశీ నిందితుడిగా ఉన్నారు. దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్.. కేసు వెనక్కు తీసుకుంటున్నట్లు అఫిడవిట్ దాఖలు చేశారు. గన్నవరం టీడీపీ ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేసిన తనపై పోలీసులే ఒత్తిడి తెచ్చి కేసును నమోదు చేయించారన్నాడు. గన్నవరం టీడీపీ ఆఫీస్ దాడి కేసులో ఫిర్యాదు దారుడిగా ఉన్న సత్యవర్ధన్.. తనను ఎవరూ కులం పేరుతో దూషించలేదని పేర్కొన్నాడు.గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీని 3 రోజుల పాటు సీఐడీ కస్టడీకి తీసుకుంటూ.. ఇటీవల విజయవాడ సీఐడీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో వంశీ 71వ నిందితుడిగా ఉన్నారు. వంశీ ఆదేశాలతోనే దాడి జరిగిందని, దాడి కేసు కుట్రను తెలుసుకునేందుకు విచారించాలని సీఐడీ తరుపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. వంశీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన ఆదేశాలు లేకుండా అక్కడ ఏదీ జరిగే అవకాశం లేదని ప్రాసిక్యూషన్ వాదించింది. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించి వంశీని మూడు రోజుల పాటు సీఐడీ కస్టడీకి ఇచ్చేందుకు అంగీకరించింది.

# లక్షల మంది ముస్లింలకు మోదీ మార్క్ రంజాన్ తోఫా



ముస్లింలు జరుపుకొనే అతి పెద్ద పండుగ.. రంజాన్. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలను పాటించిన అనంతరం భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. ఈ నెల 1వ తేదీన నెలవంక కనిపించడంతో ఈ పండగ సందడి ఆరంభమైంది. ఉపవాస దీక్షలు మొదలయ్యాయి. చంద్ర దర్శనం తరువాతే.. ముస్లింలు నెల రోజుల కాలాన్ని లెక్కించడానికి క్యాలెండర్‌కు బదులుగా చంద్రుడిని ఆధారంగా తీసుకుంటారు. నెలవంక దర్శనంతో ఆరంభం అయ్యే రంజాన్ ఉపవాస దీక్షలను మళ్లీ.. చంద్ర దర్శనం తరువాతే ముగిస్తారు. ఆ మరునటి రోజే పండగను జరుపుకొంటారు. నెల రోజుల తరువాత కూడా చంద్రుడు కనిపించకపోతే- మరో రోజు ఉపవాస దీక్షలను కొనసాగిస్తారు. ంశ్రీబనీ ఖీవజీట ఉన్నవళంగా ఆసుపత్రికి చేరుకున్న చిరంజీవి ఫ్యామిలీ, అల్లు అర్జున్ ఫ్యామిలీ మోదీ సహా.. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ఇదివరకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ తదితరులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఖీవఇనీఎవవనిటవట ఈనీతీ జనీబీ "ఖఓమా ఎనిబివతీనిబ్రత్రిజూ: యువతకు ప్రతి నెలా రూ.5000 .. ఇప్పుడే అప్లై చేసుకోండి " ప్రార్థనలు ఫలించాలని.. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో చేసే ప్రార్థనలు ఫలించాలని, ఆ అల్లా దయతో అందరికీ మంచి జరగాలంటూ అభిలాషించారు. అటు హైదరాబాద్‌లో పండగ కోలాహలం కొనసాగుతోంది. రంజాన్ చాంద్ కనిపించిన వెంటనే హైదరాబాద్ పాతబస్తీకి ఒక్కసారిగా తాకిడి పెరిగింది. భారీగా విక్రయాలు నమోదయ్యాయి. ప్రత్యేకించి- పాతబస్తీలో కొనుగోలుదారుల సందడి ఈ నెల రోజుల పాటు కనిపించింది.

# ఒకే దేశం-ఒకే ఎన్నిక.. జేపీసీ గడువు పొడిగింపు..!



న్యూఢిల్లీ: (శ్రీచక్ర) ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పీపీ చౌదరి లోక్‌సభలో కమిటీ పదవీకాలాన్ని పొడిగించే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా.. వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.దాంతో 39 మంది సభ్యుల కమిటీలో ఓ పోస్టు ఖాళీ కావడంతో కొత్తగా సభ్యుడికి చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉందని.. జేపీసీకి బిల్లును పంపాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. కమిటీకి బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వం వహిస్తున్నారుమాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాలా, మనీశ్ తివారీ, ప్రియాంక గాంధీ, బన్సూరి స్వరాజ్, సంబిత్ పాత్రాతో పాటు పలువురు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ కాల పరిమితి ఏప్రిల్ 4తో ముగియనున్నది. బిల్లుపై ఇంకా కమిటీ చర్చలు జరిపింది. సుప్రీంకోర్టు మాజీ సీజేఐలు జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ రంజన్ గొగోయ్, ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏపీ షా కమిటీ ఎదుట హాజరైన అభిప్రాయాలను తెలిపారు.

# ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరం..



అమరావతి:(శ్రీచక్ర) ఏపీ రాజధాని అమరావతి లో మంత్రి నారాయణ మంగళవారం పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తి చేశారు. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరమని, ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. గత టీడీపీ (ఱఆఖ) హాయంలో రూ. 43 వేల కోట్లకు టెండర్లు పిలిచామని, అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు.కానీ గత ప్రభుత్వం (జగన్ సర్కార్) ఇవేమీ పట్టించుకోలేదని మంత్రి నారాయణ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయన్నారు. ఐఐటీ మద్రాస్‌ను పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి, కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించామన్నారు. 90 శాతం పనులు టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. మొదట క్లీనింగ్‌తో పనులు మొదలు అయ్యాయన్నారు. ఇవాళ సెక్రెటరీ.. ప్రిన్సిపాల్ కార్యదర్శి బంగళాలు పరిశీలించామన్నారు. 186 బంగాళాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయన్నారు. గెజిటెడ్ అధికారులకు 1440,ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయని తెలిపారు. అలాగే హై కోర్ట్ 16.85 లక్షల చదరవు అడుగులు వస్తుందన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, 15 రోజుల్లో కాంట్రాక్టర్ల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని నారాయణ తెలిపారు.ప్రజలపై ఒక్క పైసా భారం కూడా లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని, వరల్డ్ బాంక్.. ఎడిబి నుంచి రుణాలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత. అప్పు తీర్చడం జరుగుతుందన్నారు. ప్రజల డబ్బు వృధా చేస్తున్నారని ప్రతిపక్షం చెబుతోందని.. ఇది సరికాదని మంత్రి అన్నారు.మరోవైపు విశాఖ జిల్లా, భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు.ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై నాలుగు రోజుల క్రితం విశాఖ స్థానిక నేతలతో చర్చించామన్నారు. వీఎంఆర్డీఏ పరిధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేశామని తెలిపారు. ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు.

# సంపాదకీయం

## పదేళ్లలో ఇండియా జీడీపీ డబుల్

భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఈజ25లో భారతదేశ జీడీపీ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ జీడీపీ 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది. 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఐఎంఎఫ్ డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా జీడీపీ 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ జీడీపీ సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ జీడీపీ వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి. భారతదేశ జీడీపీ వృద్ధిని అపూర్వమైన రేటుతో చూపిస్తున్న డేటాను బిజెపి మంత్రి అమిత్ మాల్వియా తన అధికారిక చీ పోస్ట్ ద్వారా పంచుకున్నారు. ఈ వృద్ధి వేగం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక సూపర్ పవర్‌గా నిలబెట్టింది. 2025 నాటికి జపాన్‌ను, 2027 నాటికి జర్మనీని అధిగమిస్తుందని బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అసాధారణ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, ఆయన ప్రభుత్వ అవిశ్రాంత కృషికి నిదర్శనమని మాల్వియా పేర్కొన్నారు. చురుకైన ఆర్థిక విధానాలు, సాహసోపేతమైన నిర్మాణాత్మక సంస్కరణలు, వ్యాపారాన్ని సులభతరం చేయడంపై అవిశ్రాంత దృష్టి ద్వారా, మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మార్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మునుపటి ఏ ప్రభుత్వం సాధించని విజయం ఇది అని అమిత్ మాలవ్య అన్నారు. మార్చి నెల ప్రారంభంలో, భారతదేశం వివేకవంతమైన విధానాలను ప్రశంసిస్తూ, ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు, దేశం బలమైన ఆర్థిక పనితీరు 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారడానికి కీలకమైన సంస్కరణలను స్వీకరించడంలో సహాయపడుతుందని పేర్కొంది. అధిక-నాణ్యత ఉద్యోగాలను సృష్టించడానికి, దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి నిర్మాణాత్మక సంస్కరణలు చాలా కీలకమని ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు పేర్కొంది. దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు. దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది.

# ఏప్రిల్‌లో మెగా డిఎస్సీ

మెదటిపేజీ తరువాయి...

పూర్తి చేస్తామని వెల్లడించారు. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్... చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు.. ఇక,రొటీన్‌గాఉంటేఏడాది అవుతుంది.. మరో నాలుగేళు కూడా గడిచిపోతాయి అన్నారు. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.సుపరిపాలన...ఈమూడుగుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి.. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడించారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు..20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు-చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు.. ప్రీ మాన్‌సూన్ పోస్ట్ మాన్‌సూన్ పై దృష్టి సారించాలి..ప్రతిజిల్లాకలెక్టరుఅరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు. 26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సమీక్ష జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047.. వికసిత్ భారత్ పై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి పెట్టారు.. అందుకు అనుగుణంగా.. 175 నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్‌లు ఉంటాయన్నారు.. ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి చైర్మన్ గా ఉంటారని తెలిపారు సీఎం చంద్రబాబు.. గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే పక్రియ చేపట్టాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలని అన్నారుమే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం. అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నాం. ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామని అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందే. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు- తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు.కార్యక్రమంలో మంత్రులు, సిఎస్, ఇతర ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలం

**- అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాలరావు**

**- భజనమండళ్ల గోవింద నామస్మరణతో మార్మోగిన నడకమార్గం**

తిరుపతి,పూర్వం నుండి ఎందరో మహనీయులు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచివెళ్లి స్వామివారి కృపకుపాత్రులయ్యారని టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాలరావు చెప్పారు.ఇలాంటి మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు.టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల 522వ వర్ధంతి మహోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం అలిపిరి పాదాలమండపం మెట్లోత్సవం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా రాజగోపాలరావు మాట్లాడుతూ శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తి చేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో టీటీడీ మెట్లోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనంద తీర్థ చార్యులు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు మరియు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దాదాపు 700 మందికిపైగా భజనమండళ్ల సభ్యులు భజనలు చేసుకుంటూ తిరుమలకు చేరుకున్నారు.

# ప్రైవేటు భూములేవీ 22ఏలో ఉండకూడదు

**పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎంగారి తపన**

**22ఏ, ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్**

**జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు**

**భూ సమస్యలపైన కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి**

**రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని**

అమరావతి(శ్రీచక్ర) : రాష్ట్రంలో ప్రైవేటు భూములేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవహారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక ధృడసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడు సార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. సామన్యులకు, పేదలకు ఎటువంటి నష్టం కల్గకుండా క్షేత్రస్థాయిలో భూ సంబంధ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎప్పుడూ చెబుతుంటారని, క్షేత్రస్థాయిలో పేదలు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కారమవుతాయని తెలిపారు. ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నాన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నామన్నారు. ప్రత్యేక డ్రైవ్‌రాష్ట్రంలో అన్ అబ్జెక్షనబుల్ ల్యాండ్స్ ఉన్న పేదలకు ఆ భూమిని క్రమబద్ధీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని, 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వీటి కోసం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని, దీనికి జిల్లా కలెక్టర్లు సహకారం అందివ్వాలని కోరారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా సాగింది. రీ సర్వేపైన గ్రామ సభలు పెట్టాం. ఆ తర్వాత రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. వీటితోపాటు పిజిఆర్ఎస్ లోనూ గ్రీవెన్స్ వస్తున్నాయి. వీటిల్లో 90 శాతం పరిష్కరించామని, వీటిని క్వాలిటీ డిస్పోజల్ చేయాలని ముఖ్యమంత్రి ఎప్పుడూ చెబుతుంటారు. కలెక్టర్లు ఆ దిశగా పని చేయాలన్నారు. రీ సర్వేను కూటమి ప్రభుత్వం చాలా పకడ్బందీగా చేస్తోంది. రోజుకు 20 ఎకరాల్లోనే చేస్తున్నాం. కొత్తగా పాసుపుస్తకం జారీ చేయడంతో పాటు, దానికి జియోట్యాగింగ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాల్లో పలు చోట్ల భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయని, ఇలాంటి కేసులు కూడా త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్లీడర్లతో సమావేశమై ఆ కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రజలు తమ భూముల సమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారుల వద్దకు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని, ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పగలిగేలా ఒక స్పీకింగ్ నోట్ ఇచ్చే పరిస్థితికి చేరుకోవాలని కోరారు. ఎమ్మార్వో కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది సిటిజన్ ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

# వైఎస్ పేరు తీసేసిన నోరెత్తని వైసీపీ

విశాఖపట్టణం, మార్చి 25,(శ్రీచక్ర) ఏపీలో వైఎస్ అనేది ఒక బ్రాండ్.. దివంగత నేత అమలు చేసిన సంక్షేమ పథకాలే ఆయనకు ఆ బ్రాండ్ క్రియేట్ చేశాయి. వైయస్సార్ బ్రాండ్ ఇమేజే వైసిపి ఆవిర్భావానికి పునాదులు వేసింది.. అయితే తండ్రి ఇమేజ్ ని కాపాడటానికి మాత్రం జగన్ ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న విమర్శలున్నాయి. వైయస్సార్ పేరును కనిపించకుండా చేయాలని జగన్ చూస్తున్నా పార్టీ నాయకులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో తనదైన బ్రాండ్ చూపించగలిగారు. ప్రజా సంక్షేమ పథకాలు, ఆరోగ్య శ్రీ, జలయజ్ఞం లాంటి ప్రజాకర్ష పథకాలను అమలుచేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు. అలాంటి వైఎస్‌కి ఇప్పుడు ఆదరణ కరువైనట్లు కనిపిస్తుంది. ఆ ఆదరణ, అభిమానం మిస్ అవుతుంది ప్రజల్లో కాదు.. పార్టీ పేరులో ఆ దివంగత నేత పేరు పెట్టుకుని రాజకీయం చేస్తున్న వైసీపీ నాయకుల్లో, కార్యకర్తల్లో.. వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత వెల్లువెత్తిన అభిమానంతో వీధికో విగ్రహం పెట్టారు.వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పథకానికి ఆయన పేరు పెట్టారు. అధికారం కోసం, అధికారంలో ఉన్నప్పుడు పనిచేసిన వైఎస్ ఇమేజ్ అధికారం కోల్పోయిన వెంటనే తగ్గుతున్నట్లు కనిపిస్తుంది. విశాఖ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకు వైఎస్ పేరు తొలగిస్తే ఆ పార్టీ నేతలు స్పందించిన తీరే అందుకు ఉదాహరణ.అధికారంలో ఉన్న సమయంలో విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఉన్న ఎన్టీఆర్ పేరుని తొలగించి వైయస్సార్ పేరు పెట్టింది జగన్ ప్రభుత్వం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ యూనివర్సిటీకి ఉన్న వైఎస్సార్ పేరుని తొలగించి మళ్లీ ఎన్టీఆర్ పేరును పెట్టింది. హెల్త్ యూనివర్సిటీ స్థాపించినప్పటి నుంచి ఎన్టీఆర్ పేరు ఉంది కాబట్టి తర్వాత వైఎస్ఆర్ పేరు మార్చినా ఎలాంటి విమర్శలు రాలేదు. కొత్త జిల్లాల ఏర్పాటులో కడప జిల్లాకు వైఎస్ఆర్ పేరు కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టి వైసిపి ప్రభుత్వం ఆ నాయకులకు గౌరవ ఇచ్చామని చెప్పుకుందివైఎస్ఆర్ చనిపోయిన తర్వాత ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్లో చర్చించి విశాఖలో ఉన్న ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకు వైఎస్ పేరు పెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 9 నెలల తర్వాత ఐపీఎల్ మ్యాచ్ల కోసం స్టేడియం రెనోవేషన్ చేస్తున్న సందర్భంలో స్టేడియానికి వైఎస్ పేరు తొలగించి ఏసీఏ, వీ డిసిఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం అని పేరు మార్చారు. ఇప్పుడు ఇదే పెద్ద రాజకీయ దుమారం లేపుతుంది. విశాఖలోని క్రికెట్ స్టేడియానికి వైఎస్ పేరు తొలగించడం, వైయస్సార్ జిల్లాకు కడప యాడ్ చేసి వైఎస్ఆర్ కడప జిల్లాగా ప్రతిపాదించడంతో వైఎస్ పేరు కనిపించకుండా, వినిపించకుండా చేయడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించుకుందని వైసీపీ ఆరోపిస్తోందివిశాఖలోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగించిన వెంటనే వైసీపీ నాయకులు ఒక్కసారిగా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఉన్న వైసీపీ నాయకులు కార్యకర్తలు విశాఖ క్రికెట్ స్టేడియం వద్దకు చేరుకుని ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆందోళనకు పిలుపునివ్వడంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి మళ్లీ వైయస్సార్ పేరు పెట్టే రేంజ్లో ఆందోళన చేస్తారని అందరూ భావించారు.అయితే వైసీపీ నాయకులు ఇచ్చిన పిలుపు, చేసిన ఆందోళన కేవలం ఉనికిని కాపాడుకోవడానికి తప్ప.. నిజంగా వైఎస్ మీద అభిమానంతో కాదని స్పష్టమైంది. విశాఖ ఇంటర్నేషనల్ స్టేడియం దగ్గర వైసీపీ చేపట్టిన ఆందోళనకు కనీస స్పందన లేకపోవడం గమనార్హం.. వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న గుడివాడ అమర్నాథ్ తానే పిలుపునిచ్చారు కాబట్టి ఆందోళనకు హాజరవ్వక తప్పలేదు.. అమర్నాథ్‌తో పాటు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్ కుమార్, చింతలపూడి వెంకటరామయ్య, అరకు మాజీ ఎంపీ గొట్టేటి మాధవి, విశాఖ నగర మేయర్ గొలగాని వెంకట కుమారి, కొంతమంది కార్పొరేటర్లు సహా.. మహా అయితే వంద మంది కార్యకర్తలు ఆ ఆందోళనలో కనిపించారు.విశాఖ నార్త్ వైసీపీ ఇన్చార్జ్ కేకే రాజును పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో ఆందోళనకు రాలేదు. కూటమి ప్రభుత్వంతో పాటు సొంత పార్టీ నాయకుల్ని తీవ్రస్థాయిలో విమర్శించే విశాఖ దక్షిణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ లాంటి వ్యక్తి కూడా ఆందోళనకు హాజరు కాకపోవడం ఎన్నో అనుమానాలకు తావిస్తోంది. దానికి తోడు ఉత్తరాంధ్ర వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ గా నియమితులైన మాజీ మంత్రి కురసాల కన్నబాబు సైతం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆ కార్యక్రమానికి దూరంగా ఉండటం విమర్శల పాలవుతోంది. పార్టీలోని కీలకమైన నాయకులే రాకపోతే సాధారణ కార్యకర్తలు ఎలా వస్తారు అనే చర్చ మొదలైంది.క్రికెట్ స్టేడియానికి వైఎస్ పేరు తొలగించడంతో ఇటు మీడియా ముందు, అటు సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసిన వైసీపీనాయకులు కార్యకర్తలు ఆందోళనలో పాల్గొనడానికి మాత్రం ఆసక్తి చూపించలేదు. స్టేడియానికి తన తండ్రి పేరు తొలగింపుపై వైసీపీ అధ్యక్షుడు జగన్ కూడా ఎక్కడా స్పందించలేదు. ఈ మధ్య సోషల్ మీడియా పోస్టులతో తన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి. కూటమి ప్రభుత్వం చేసిన పని కరెక్ట్ కాదని ఎక్స్‌లో పోస్ట్ కూడా పెట్టలేదు. కన్న కొడుకే అలా ఉంటే పార్టీ నాయకులు కార్యకర్తలకు అంతకంటే ఏం అభిమానం ఉంటుందిలే అన్న సెటైర్లు వినిపిస్తున్నాయి.వైయస్సార్ పేరు క్రికెట్ స్టేడియం కు పునరుద్ధరించాలంటూ పిలుపునిస్తే ఉత్తరాంధ్ర నుంచి, కనీసం విశాఖ జిల్లా నుంచి 100 మంది కార్యకర్తలు కూడా హాజరు కాలేదంటే వైసీపీ శ్రేణులకు దివంగత నేతపై ఏంత ప్రేమ ఉందో అర్థమవుతోందంటున్నారు. వైఎస్ పేరుని వైసీపీ రాజకీయంగా వాడుకుంది తప్ప.. ఆయన ఇమేజ్‌ను కాపాడాలని జగనే భావించడం లేదని.. జగన్‌కి ఎంత సేపు సెల్ఫ్ ఇమేజే ముఖ్యమన్న విమర్శలు సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్నాయి. వైఎస్ పేరు తొలగించారు కాబట్టి పార్టీ విమర్శలు పాలు కాకుండా ఉండడానికి ఓ ధర్నాకు పిలుపిచ్చి చేతులు దులుపుకున్నారని నెటిజన్లు దెప్పి పొడుస్తున్నారు.2024 ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమైన వైసీపీ తిరిగి అంతో ఇంతో ఫాంలోకి రావాలంటే ఏదో ఒక ఇష్యూ ఎత్తుకుని ఆందోళనలు, ఉద్యమాలతో ప్రజల్లో ఉండటానికి ప్రయత్నించాలి? అంది వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోకుండా ప్రభుత్వంపై ఎదురు దాడి చేయాలి. అయితే తన ప్యాలెస్ టూర్లకే పరిమితమవుతున్న జగన్ ప్రజాసమస్యలను పట్టించుకోవడం లేదన్న విమర్మలు ఇప్పటికే పెరిగిపోతున్నాయి. ఇప్పుడు విశాఖ స్టేడియానికి తండ్రి పేరు తొలగించినా మాజీ ముఖ్యమంత్రి స్పందించే తీరిక లేకుండా పోయింది. ఆ ఇష్యూని వైసీపీ సరిగ్గా హ్యాండిల్ చేసుంటే వైఎస్‌కు ఉన్న ఇమేజ్‌తో వైసిపికి కూడా మైలేజ్ వచ్చేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే జగన్ నోరు మెదపలేదు.. పార్టీ శ్రేణులు స్పందించకపోవడంతో ఆందోళన తూతూ మంత్రంగా ముగిసి.. ఆ పార్టీ ప్రతిష్ట మరింత దిగజారిందంటున్నారు.. అదే ఇప్పుడు వైజాగ్ వాసుల్లో చర్చనీయాంశంగా మారింది

# న్యాయవాదుల క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా స్పోర్ట్స్ సెక్రటరీ బేస్త.సుధాకర్



కర్నూల్ లీగల్, మార్చి 26 (శ్రీ చక్ర) : న్యాయవాదుల క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని స్పోర్ట్స్ సెక్రటరీ న్యాయవాది బేస్త.సుధాకర్ అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద స్పోర్ట్స్ సెక్రటరీగా ఏగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది బేస్త సుధాకర్ ను సీనియర్ మహిళా న్యాయవాదులు నాగలక్ష్మి దేవి, అరుణ తదితరులు పూలమాలవేసిఘనంగాసత్కరించారు. ఈసందర్భంగా న్యాయవాది సుధాకర్ మాట్లాడుతూ న్యాయవాదులు ప్రతి రోజు వ్యాయామం చేయడం వల్లపనిఒత్తిడినుండి ఉపశమనం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో, న్యాయవాది రామాంజనేయులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్"కర్నూల్ లీగల్,



మార్చి 25 (శ్రీ చక్ర) : జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి “లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్” నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు, పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఏ. సులోచన పాల్గొన్నారు

# కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న మంత్రి టి.జి భరత్



అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండు రోజుల పాటు జరుగనున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా మొదటి రోజు.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పాల్గొన్నారు.

# రాఘవరాజు పల్లెలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

కొలిమిగుండ్ల, టి 25 (శ్రీచక్ర): తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం రాఘవరాజు పల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు స్థానిక భజన మండలిచే భజనలు, మూడు రోజులపాటు జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం ముక్కోటి దేవతా స్వరూపమైన గోపూజ మరియు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. మొదటి రోజు శ్రీమద్రామాయణం విశిష్టతపై ప్రవచనం జరిగినది. ఈ కార్యక్రమం లో ఎ.ఎరికెల రెడ్డి, ఎ.ఆదిరెడ్డి, ఎ.నారాయణ రెడ్డి, ఎ.గంగిరెడ్డి, ఎ.సాయి ప్రతాప్ రెడ్డి, బి. రాంబాబు, బి. రఘురామయ్య, బి. దస్తగిరి, ఎస్.శివాంజ నేయులు, ఒ.రామసుబ్బయ్య, ఎ. భాస్కర్ రెడ్డి, ఎ. బాల నాగిరెడ్డి, ఎ. వెంకట్రామిరెడ్డి, ఒ.వెంకట సుబ్బయ్య, ఎస్.రామ్ కుమార్, టి.శ్రీనివాసులు, బి.బాల భూషణ్, యం.శ్రీనివాసులు, ఒ.శ్రీనివాసులు, యం.గోపాల్ రెడ్డి, ఎ.జనార్ధన్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# విద్యార్థులందరూ “పోక్సో యాక్ట్ -2012” పై అవగాహన పెంచుకోవాలి.





కర్నూల్ లీగల్, మార్చి 25 (శ్రీ చక్ర) : న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గార్గేయపురంలోని గవర్నమెంట్ హై స్కూల్ లో “పోక్సో యాక్ట్ “ పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా కర్నూలు జిల్లా స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కేసెస్ కోర్టు న్యాయమూర్తి ఇ.రాజేంద్ర బాబు హాజరై జడ్జి మాట్లాడుతూ విద్యార్థులందరూ “పోక్సో యాక్ట్ -2012” పై అవగాహన పెంచుకోవాలన్నారు. పిల్లలకు, అంగన్వాడీ కార్యకర్తలకు, మహిళా పోలీస్ లకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే ఫోక్సో చట్టం 2012 ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. 18 సంవత్సరాల లోపు వారిపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా ఈ పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ పోక్సో కేసులను త్వరగ పరిష్కరించేనీదుకు ప్రత్యేక కోర్ట్ ఉందని,, ఆ కోర్ట్ కు నేనే జడ్జి నని తెలిపారు. పిల్లలకు ఏదయినా సమస్య వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్.1098కి కాల్ చేసి చెప్పవచ్చు నని తెలిపారు. ఈ సదస్సులో తాలూక ఏ.ఎస్.ఐ. గోపాల్, హెడ్ మాస్టర్ వెంకట రాముడు, వార్డెన్ మదారి, ఐసీడీస్ సూపర్ వైజర్స్ విజయ లక్ష్మి, పద్మావతి, టీచర్స్ శారద, లక్ష్మి దేవి పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్

## మీ భద్రత మా భాధ్యత... మీ రక్షణే మా ధ్యేయం
## కర్నూలు శక్తి టీం పోలీసుల భరోసా




కర్నూలు, మార్చి 25 (శ్రీచక్ర): అత్యవసర సమయంలో మహిళలు శక్తి సోస్ యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం కర్నూలు మహిళా పియస్ డిఎస్పీ శ్రీనివాసాచారి పర్యవేక్షణలో మహిళా పియస్ సిఐ విజయలక్ష్మీ ఆధ్వర్యంలోకర్నూలు , సుంకేశుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి మొబైల్ కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో మొబైల్ ను 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందన్నారు. దగ్గర్లోని పోలీసులు 5 నిమిషాల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు. అంతేకాకుండా ఈ యాప్ లో ఇంట్లో నుంచే ఫిర్యాదు చేయవచ్చన్నారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. శక్తి టీం యొక్క పనితీరు, శక్తి సోస్ యాప్ యొక్క ఉపయోగాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్, డయల్ 112, 181, చైల్డ్ లైన్ 1098 , కర్నూలు పోలీసు వాట్సప్ 7777877700, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెం 1930 యొక్క ఉపయోగాలు , ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, మొదలైన విషయాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ పియస్ సిఐ విజయలక్ష్మీ, శక్తి టీమ్ సిబ్బంది, కర్నూలు సెయింట్ జోసఫ్ కళాశాల ప్రిన్సిపల్ డా .శాంత , లెక్చరర్లు పల్లవి, సునీత విద్యార్థినులు సుమారు 300మంది పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలు సర్దుబాటు చేయడం, రైతుల భూ సమస్యలు పరిష్కరించడం గ్రామ సచివాలయ సర్వేర్లదే బాధ్యత, ఎమ్మార్వో గీత ప్రియదర్శిని వెల్లడి,





పెద్దకడుబూరు, మార్చ్ 25 (శ్రీ చక్ర):- పెద్దకడుబూరు మండలంలోని ఇప్పటికే చాలామంది రైతులు భూ సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ, మండలంలోని గ్రామీణ ప్రాంత రైతులు భూరి సర్వేలో భాగంగా భూములన్ని తప్పులు తడకగా ఆన్లైన్లో పేర్లు నమోదు కావడంతో చాలామంది రైతులు మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నప్పటికీ గ్రామ సచివాలయ సర్వేయర్లు, గ్రామీణ ప్రాంత వీఆర్వోలు పట్టించుకోవడంలేదని పలు గ్రామీణ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గ్రామీణ ప్రాంత రైతుల యొక్క భూములను,భూసమస్యలను సర్దుబాటు చేయడం గ్రామ సచివాలయ సర్వేర్లపైనే ఉందని పెద్దకడుబూరు మండల తాహాశీల్దారు గీతాప్రియదర్శిని అన్నారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో సర్వేర్లు చేస్తున్న భూరీసర్వే ను అమె పరిశీలించారు. ఈసందర్భంగా అమె రైతులను సర్వేర్లును ఉద్దేశించి మాట్లాడాతూ భూరీసర్వే లోవచ్చిన చిన్న చిన్న లోసుగులను సర్దుబాట్లు చేయడం గ్రామ సచివాలయ సర్వేర్లపైన ఎంతైనా ఉందని మండల తాసిల్దార్ సూచించారు. అలాగేభూరీసర్వే కూడా పూర్తి అయినా గ్రామాల్లో రైతులకు ఎవరి గట్లు వాళ్లకి చూపించడం జరుగుతుందని అమె అన్నారు. ఆన్లైన్లో భూమి ఎంత ఉంటే అంతే భూమిపైన ఉండే అవకాశం ఉంటుందని రైతులకు సూచించడం జరిగిందని రైతులకు చెప్పడం జరిగింది. సర్వేలకు రైతులు గొడవలు పడి ఆటంకాలు కలిగించొద్దని రైతులకు మండల తాసిల్దార్ సూచించడం జరిగినది. జవబితి పరిస్థితుల్లో భూ సమస్య ఇక్కడే సర్దుమనిగేటట్లు చూడాలని కోర్టు వ్యవహారాలు ఆర్ ఓ ఆర్ కేసులు వద్దు అని ఎమ్మార్వో గీత ప్రియదర్శని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్వో. సర్వేర్లు గ్రామ టిడిపి నాయకులు. నరసింహులు మానప్ప నాగేష్ వీరేష్ అయ్యప్ప పెద్ద ఆంజనేయ హుసేని బసప్ప నరసయ్య అంగడి నరసింహారెడ్డి చంద్రయ్య రాజు మరియు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు

# శ్రీశైల దేవస్థానం లోని అమ్మవారికి కొబ్బరికాయుల సమర్పణ


నంద్యాల జిల్లా శ్రీశైలం మార్చి 25 చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు (కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి



కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా మంగళవారం అనగా ఈ రోజున (25.03.2025) అమ్మవారికి కొబ్బరికాయులు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది.

# పన్ను బకాయిదారులకు కమిషనర్ లేఖ

**పన్ను బకాయిలపై 50% శాతం మాఫి సద్వినియోగపరచుకోండి**
**సచివాలయ సిబ్బందితో వాట్సాప్ ద్వారా చేరవేత**
**ప్రయోజనాలు పొందుతూ ఇంకా జాప్యాన్ని అంగీకరించలేం**
**చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు సమయం ఆసన్నమైంది**



కర్నూలు, మార్చి 25(శ్రీచక్ర): నగరంలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుములను రాబట్టేందుకు వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్తున్న కర్నూలు నగరపాలక సంస్థ మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన చేసిన జీవో 46 ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వినూత్నంగా బకాయిదారులకు సచివాలయ సిబ్బందితో వాట్సాప్ ద్వారా లేఖ పంపారు. కొన్నేళ్లుగా బకాయిలు చెల్లించాలని వివిధ రూపాల్లో కోరుతున్నప్పటికీ, కొంతమంది బకాయిదారులు మొండిగా వివరించడం అంగీకరించలేమని కమిషనర్ లేఖలో పేర్కొన్నారు. చెత్త సేకరణ, వ్యర్థాల తొలగింపు, పూడికతీత పనులు, రహదారుల పరిశుభ్రత, శునకాల బెడద నియంత్రణ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, రహదారుల నిర్వహణ, ఉద్యానవనాల నిర్వహణ, మురుగు కాలువల నిర్మాణాల అవసరం పౌరులకు ఎంతుందో,వీటి కోసం నిధులు సమకూర్చుకోవడం కూడా అంతే అవసరమని స్పష్టం చేశారు. మొండి బకాయిదారులపై తమకున్న విచక్షణ అధికారము ఉపయోగించి చట్ట ప్రకారంగా మరింత కఠిన చర్యలు తీసుకునేందుకు సమయం ఆసన్నమైందన్నారు. తాగునీటి సరఫరా నిలిపివేయడం, షాపులు సీజ్ చేయడం వంటివి తప్పదని హెచ్చరించారు. ప్రయోజనాలు పొందుతూ పన్నులు చెల్లింపునకు జాప్యం చేయడం తగదని, సత్వరమే తమ పన్నులను చెల్లించాలని కమిషనర్ బకాయిదారులకు హితవు పలికారు.


# ప్రత్యేక కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

## నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు



కర్నూలు, మార్చి 25 (శ్రీచక్ర): నగరంలోని శివారు ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం కోసం పన్నులు చెల్లింపునకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు సూచించారు. మంగళవారం ఆయన మద్దూర్ నగర్ 62వ సచివాలయంలోని ప్రత్యేక కౌంటరును పరిశీలించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. నగరంలోని దూరప్రాంతాల ప్రజలు పన్నులు చెల్లించేందుకు వ్యయ ప్రయాసాలతో నగరపాలక కార్యాలయానికి రావాల్సిన పనిలేకుండా, మూడు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మద్దూర్ నగర్ 62వ సచివాలయం, కల్లూరు 85వ సచివాలయం, బాలాజీ నగర్ 104వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, ఉదయం 7 నుండి రాత్రి వరకు 7 వరకు ఇవి పనిచేస్తాయన్నారు. ఈ నెల 31వ తేదీతో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని, కావున ప్రజలు సత్వరమే పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

# పూర్తి పన్నులు చెల్లించు వారికి 50 శాతం వడ్డీ మాఫీ:మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి



నంద్యాల, మార్చి 25-నంద్యాల పట్టణ పరిధిలో గల భవన యజమానులు 2024-25 ఆర్ధిక సంవత్సరము వరకు ఉన్న ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలము పన్నుల బకాయిలతో సహా ఏకమొత్తంగా ఈ నెల 31-లోగా చెల్లించు వారికి 50 శాతం వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముందుగా ఏకమొత్తంగా వడ్డీతో సహ చెల్లించిన వారికి రాబోవు 2025-26 ఆర్థిక సంవత్సరపు ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలముల పన్నుల నందు మీరు కట్టిన వడ్డీలో 50 శాతం సర్దుబాటు అగును అని ఆయన అన్నారు . సదరు విజ్ఞప్తిని ప్రజలు గమనించి, 50 శాతం వడ్డీ మాఫీ అవకాశాన్ని వినియోగించుకోనవలసినదిగా సూచించారు . ఆఫీసు పని దినములలో మీ యొక్క వార్డు సచివాలయం నందు, పురపాలక సంఘ కార్యాలయము నందు గల ప్రత్యేక కౌంటర్ల యందు కూడ చెల్లించవచ్చునని తెలిపారు. సెలవు రోజులలో కూడా పురపాలక సంఘ కార్యాలయము మరియు సచివాలయం నందలి ప్రత్యేక కౌంటర్లు పని చేయునని అన్నారు.

# సుస్థిర వ్యవసాయంతో ఆర్థిక వృద్ధి

నంద్యాల , మార్చి 25-రైతులు సుస్థిర వ్యవసాయంలో భాగంగా బహుళ పంటలు సాగు చేస్తే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఎడీఏ రాజశేఖర్. మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు. జిల్లా వనరుల బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ ఉమామహేశ్వరమ్మ సూచించారు. నంద్యాల మండలంలోని అయ్యలూరు. పెద్ద కొట్టాల , గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు.

## కూటమి నాయకుల పై అసత్య ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



జీలుగుమిల్లి మార్చి 25 శ్రీ చక్రఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని గత ఐదు రోజుల క్రితం వైఎస్ఆర్సిపి కార్యకర్త హత్యకు గురైన వ్యక్తి (గంధం బోస్)ని కూటమి నాయకుల పై అసత్య ఆరోపణలు చేసి,సాక్షి మీడియా లో,సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలవరం నియోజకవర్గ స్థాయి లోని నాయకులు కార్యకర్తలు స్థానిక ఎమ్ ఆర్ ఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీ గా పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్.ఐ నవీన్ కుమార్ కి పిర్యాదు చేశారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై,తప్పుడు కథనాలు ప్రచారం చేసి కూటమి నాయకుల పై అసత్య ఆరోపణలు చేయడం దారుణమని అన్నారు.సోషల్ మీడియా లో, సాక్షి ఛానల్ లో అసత్య ఆరోపణలు చేసిన వారిని అదుపులోకి తీసుకొని వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్ ఐ కు తెలిపారు.ఈ కార్యక్రమం లో జనసేన టిడిపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి. పి.ఆంకంపాలెం ఎంపీటీసీ నాలి. శ్రీను ఏడు మండలాలకు చెందిన జనసేన, తెలుగుదేశం,బిజెపి కి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

## కాజులూరులో కార్పొరేషన్ లోన్లకు 209 దరఖాస్తులు.ఎంపీడీవో రాంబాబు.



కాజులూరు,మార్చి 25(శ్రీచక్ర) వివిధ కార్పొరేషన్ లోన్లకు కాజులూరు మండల పరిధిలో 209 దరఖాస్తులు వచ్చినట్లు కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు తెలిపారు. ఈ మేర కు మంగళవారం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఇట ీవల ప్రకటించిన బీసీ,ఈబీసీ, కాపు కార్పొరేషన్ , లోన్లకు మం గళవారం సాయంత్రంతో ముగిసిందని తెలిపారు. ఇప్ప టివరకు కాజులూరు మండల పరిధిలో బీసీ కార్పొరేషన్ 95, ఈ బీసీ కార్పొరేషన్కు 4, వైశ్య కార్పొరేషన్కు 5, కాపు కార్పొరేషన్ 105 దరఖాస్తులు వచ్చాయన్నారు. అయితే ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిగణలో తీసుకుని దరఖాస్తుదారులకు ప్రత్యేకంగా మరో రోజు దరఖాసుదారులకు సమాచారం ఇచ్చి పిలవనున్నట్లు తెలియజే శారు. అలాగే కాపు కార్పొరేషన్ ద్వారా 45, ఈ బీసీలో వివిధ కమ్యూనిటీలకు ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 12, బిసి కార్పొరేషన్ ద్వారా 60 మంది కి దరఖాస్తుదారులకు వారు ఎంచుకున్న యూనిట్లను బట్టి ఎంపిక చేస్తారని సందర్భంగా ఎంపీడీవో రాంబాబు తెలిపారు.

# అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు పొందిన డాక్టర్ చప్పిడి



కాజులూరు, మార్చి 25(శ్రీచక్ర)డాక్టర్ సప్పుడు వెంకటేశ్వరరావు అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు నో అందుకున్నారు. ఈమేరకుఅలయన్స్ అంతర్జాతీయ సమావేశం చెన్నై హోటల్ సవేరాలో జరిగింది .ఈ సమావేశంలో అంతర్జాతీయ అధ్యక్షులు బాలచంద్రన్ చేతుల మీదుగా డాక్టర్ చప్పిడికి అంబాసిడర్ఆఫ్ గుడ్ విల్ అవార్డు దక్కింది ఈ అవార్డు అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థలో అత్యధిక విలువైనది అలాగే ఇంటర్నేషనల్ 100% శాతం ప్రెసిడెంట్ మెడల్ మరియు సర్వీస్ అవార్డ్ 100% గ్రోత్ అవార్డ్ 100% లీడర్షిప్ మెడల్ మరియు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బాలచంద్రన్ చేతుల మీదుగా అందుకోవటం జరిగిందని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు .రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సేవలు మరిన్ని గుర్తింపుతో పాటు భాధ్యతలను ఇస్తాయని ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు సాగాలని మనకున్న దానిలో ఎంతో కొంత పరులకు సహాయం చేయడం చాలా మంచిదని తద్వారా భగవంతుడు మనకు వేలు చేకూరుస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే ఈ 2024 -25 సంవత్సరం గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు మరియు ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై మాటూరి శిరీషలకు కూడా ఈ అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు వారు చేసిన సేవలకు గుర్తింపుగా సవేరా హోటల్ లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అలై డిబిజి శాస్త్రి అంతర్జాతీయ మొదటి ఉపాధ్యక్షులు థర్డ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ రాజేశ్వరరావు సెకండ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ తోమర్ మరియు జిల్లాకు చెందిన జిల్లా గవర్నర్ ఎలెక్ట్ గోవిందరాజు పెంకె మరియు శివకుమార్ రీజియన్ చైర్మన్ సుభద్ర గణేష్ దుర్గ సుభద్ర జోన్ చైర్మన్ నాగేంద్ర శ్రీనివాస్ రజనీ గౌరీ వరప్రసాద్ వైస్ గవర్నర్ అలై మాధవరావు ఫస్ట్ గవర్నర్ కె వి వి సత్యనారాయణ శ్రీదేవి డాక్టర్ జలగం కృష్ణ ప్రసాద్ చిట్టూరి వరప్రసాద్ పి ఆర్ వో సతీష్ తదితరులు వీరిని అభినందించారు జిల్లా 106 లో ఇప్పటి వరకు అరుదైన అవార్డుగా వారు పేర్కొన్నారు ఈ మూడు అవార్డులు జిల్లాకు దగ్గడం గర్వకారణం అని వారు తెలిపారు.

# జలజీవన్ నిధులపై స్పందించిన బిజెపి శ్రేణులు

కాజులూరు, మార్చి 25 (శ్రీచక్ర)కాజూలూరు మండలం నామవినిపాలెం గ్రామంలో ప్రధానమంత్రి జలజీవన్ మిషన్ నిధులు వెనక్కి అన్న శ్రీచక్ర శీర్షికకు కాజులూరు మండల బిజెపి శ్రేణులు స్పందించారు.దీంతో మంగళవారం నామవానిపాలెం గ్రామంలో మండలానికి చెందిన పలువురు బిజెపి శ్రేణులు గ్రామంలో జరిగిన పనుల గురించి స్థానిక సర్పంచ్ భూపతిరాజు సూర్యనారాయణ రాజు తోపాటు, గ్రామంలో ప్రజల నుండి వివరాలు సేకరించారు. కాజూలూరు మండల బిజెపి నాయకులు ఈ విషయంపై గ్రామంలో పర్యటించి ప్రజలను వివరాలు అడగగా అధికారులు నిర్లక్ష్యంతో తమకు త్రాగునీరు లేకుండా పోయిందని వాపోయారు. గ్రామంలో పలుచోట్ల వివిధ ప్లసుల్లో జలజీవన్ పనులుకు సంబంధించిన మెటీరియల్ ఎక్కడ కక్కడ పడేసి నిదులు దుర్వినియోగం చేసేప్రయత్నం చేస్తున్నారని గ్రామ సర్పంచ్ భూపతిరాజు వెంకట సూర్యనారాయణ రాజు ఆరోపించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు మంత్రి సుభాష్ ప్రజలకు సేవ చేయాలనే మంచి సంకల్పంతో అభివృద్ధి పనులకు నిధులు సమకూరుస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణతో పనులు పూర్తి చేయలేక పోవడందురదృష్టకరమన్నారు ఈ విషయాన్ని మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువెళ్లి కూటమికి చెందిన కార్యకర్తగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. అలాగే ఆయన



ఆదేశానుసారం బిజెపి రాష్ట్ర,జిల్లా పార్టీ అధ్యక్టులకు జలజీవన్ మిషన్ కు సంబంధించి పనుల విషయమై వివరింఛ నున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా సంబంధం అధికారులు బాధ్యతగా పనితీరును కనబరిచాలని ఈ సందర్భంగా కోరారుగత వైసిపి పాలన మాదిరిగా ప్రజలను పట్టించుకోకుండా అధికారు వ్యవహరిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ప్రజలకు పనిచేజవాబుదారి తనంగా ఉండాలని బిజెపి నాయకులు సలాదిమీదబాబు ఈసంధర్బంగా అన్నారు.


## రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక. కోటేశ్వరరావు**

కోట మార్చి 25(శ్రీ చక్ర ) : కోట మండలం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాకోటేశ్వరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలుగా ఒక్కొక్క పార్లమెంటును ఒక్కొక్క జిల్లా ప్రకటించడం మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.రైతుకి పండించిన పంటకి సరైన గిట్టుబాటు ధర లేకపోవడం, దళారుల చేతిలో మోసపోతున్న రైతులను చూసి కేంద్ర ప్రభుత్వం 19,700 గరిష్టంగా రైతు కేంద్రాల ఏర్పాటు చేసి రైతులని ఆదుకొందని అన్నారు. ఈ రైతు కేంద్రాలు ఎకరాకి 40 బస్తాలు మాత్రమే కొంటాము అంటున్నారని ఈ చుట్టుపక్కల ప్రాంతాలు మొత్తం ఎకరాకి 85 బస్తాలు పొందుతాయని మిగతా ధాన్యం ఏమి చేసుకోవాలో రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారని తను జాతీయ ఉపాధ్యక్షుడు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన వెంటనే జాయింట్ కలెక్టర్ కి దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కారం ఇస్తామని ఆయన తెలిపారు. ఈ సమస్య 14 మండలాలను కోస్తా ప్రాంతం నుంచి రాయలసీమలో కలపడం జరిగిన దానివల్ల ఇక్కడ ప్రాంతీయులు ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.


## ఎస్ఎల్బీసీ టన్నెల్లో మరో మృతదేహం వెలికితీత..

### ఇంజినీర్ మనోజ్కుమార్గా గుర్తింపు



అచ్చంపేట, మార్చి 25 : దోమలపెంట ఎస్ఎల్బీసీ టన్నెల్ నందు 33వ రోజు మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్ నందు సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు.రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్గా గుర్తించారు. అనంతరం డెడ్బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. వారికోసం కేంద్ర రాష్ట్ర సంస్థలకు చెందిన అనేక విభాగాల రెస్క్యూ సిబ్బంది రాత్రింబవళ్లు మూడు షిఫ్టులుగా అన్వేషణ చేస్తున్నారు. సహాయక చర్యలకు అనేక అడ్డంకులు వస్తున్న వాటిని అధిగమిస్తూ మృతదేహాల వెలికితీతకు శాయశక్తుల శ్రమిస్తున్నారు. 8 మందిలో 16వ రోజు గురుపత్ సింగ్ మృతదేహం లభ్యం కాగా బయటకు తీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగుతుండగా ఈ రోజు రెండో కార్మికుడి మృతదేహం కనిపించింది. మిగిలిన ఆరుగురి మృతదేహాల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# టూరిజం హబ్ గా విజయవాడ




విజయవాడ, మార్చి 25,అమరావతికి గేట్ వేగా ఉన్న విజయవాడను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటక కేంద్రంగా విరాజిల్లిన విజయవాడకు.. పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కృష్ణా తీరంలోని బెజవాడ నగరాన్ని వివిధ రంగాల సమగ్ర అభివృద్ధితోనూ పరుగులు తీయించాలని.. ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం అన్ని వర్గాల ప్రజలను భాగస్వాముల్ని చేసేందుకు.. ఎన్టీఆర్ జిల్లా అధికారులు పక్కా ప్లాన్తో ముందుకెళ్తున్నారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.

1.విజయవాడకు పుదుచ్చేరి తరహాలో బ్రాండింగ్ తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. 'వైబ్రెంట్ విజయవాడ' పేరుతో ఒక లోగోను రూపొందించాలని అధికారులు భావిస్తున్నారు. 2.ప్రభుత్వ శాఖలు ఛాంబర్ ఆఫ్ కామర్స్, హోటల్ అసోసియేషన్, ఇతర సంఘాల సహాయంతో పర్యాటక ప్యాకేజీని రూపొందించనున్నారు. విజయవాడలో ఉన్న పర్యాటక ప్రదేశాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. 3.మంటపం, గాంధీ కొండ, ప్రకాశం బ్యారేజీ, రాజీవ్ గాంధీ పార్కు, మొగల్రాజపురం గుహలు, ఉండవల్లి గుహలు, భవానీ ద్వీపం, కొండపల్లి కోట వంటి ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు. కనకదుర్గ అమ్మవారి దేవాలయం, మరకత రాజరాజేశ్వరీ దేవాలయం, వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం, ఆంజనేయ స్వామి వారి దేవాలయం, ప్రసన్న గణపతి దేవాలయం, త్రిశక్తి పీఠం, రామలింగేశ్వర స్వామి దేవాలయం వంటి మతపరమైన పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు. 4.పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పర్యాటకులకు వసతి, రవాణా, ఆహారం, ఇతర సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. 5.విజయవాడ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం వివిధ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విజయవాడ పర్యాటక ప్రదేశాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 6.విజయవాడలో భవాని ద్వీపం మంచి టూరిస్ట్ స్పాట్. భవాని ద్వీపాన్ని ఒక గొప్ప పర్యాటక ప్రదేశంగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అక్కడ కొత్త పర్యాటక ఆకర్షణలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 7.ప్రకాశం బ్యారేజీని కూడా పర్యాటక ప్రదేశంగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. బ్యారేజీ చుట్టూ పర్యాటక సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. 8.విజయవాడలో ఉన్న చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆ ప్రదేశాలను పర్యాటకులకు ఆకర్షణీయంగా మార్చడానికి చర్యలు తీసుకుంటోంది. 9.విజయవాడ నగరంలోనే కాకుండా.. చుట్టూ కొత్త హోటళ్లు, రిసార్ట్లను నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. అలాగే బెజవాడ చుట్టుపక్కల ఉన్న పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ప్రభుత్వం ( .10.విజయవాడకు దేశంలో ఎక్కడినుంచైనా సులభంగా చేరుకోవచ్చు. ఎయిర్, రైల్వే, రోడ్ కనెక్టివిటీ ఉంది. దీంతో పర్యాటకంగా ఎన్టీఆర్ జిల్లా అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# శారదా పీఠం అక్రమాలపై "సిట్" వేయాలి

**శారదా పీఠంలో అక్రమ నిర్మాణాలు కూల్చివెయ్యాలి**

**శారదా పీఠం పునాదులు కదులుతుండడం ప్రజా విజయం**

- తెలుగు శక్తి చేసిన పోరాటాల ఫలితం ఇది
- పీఠం భూమి ఆక్రమణలో ఉందని పెందుర్తి తాసిల్దార్ అప్పట్లోనే ప్రకటన
- విషయం సున్నితమైనది కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల కోసం నిరీక్షించారు
- ఎట్టకేలకు పీఠం మేనేజర్ కు ఆక్రమణల పై నోటీసులు జారీ
- ఆక్రమణలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకునే ముందుగా అక్కడి విలువైన సంపద తరలిపోయే ఛాన్స్
- అందుకే ముందస్తుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి

విశాఖపట్నం:శారదా పీఠం పునాదులు కదులుతుండడం తెలుగు శక్తి చేసిన పోరాటల వల్లనే సాధ్యమైందని, ఇది ప్రజల విజయమని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఇదే విషయమై మంగళవారం ఉదయం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. ఆయన మాట్లాడుతూ శారదా పీఠంలో అక్రమ నిర్మాణాలు కూల్చివెయ్యాలి తాము గతంలో శారదా పీఠం అక్రమాలపై పెందుర్తి తాసిల్దార్ తో పాటు జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. తాము చేసిన ఫిర్యాదుల ఫలితంగానే సర్వే నిర్వహించిన అనంతరం పెందుర్తి తాసిల్దార్ మీడియాతో మాట్లాడుతూ.. శారదా పీఠంలో కొంతమేర భూమి ఆక్రమణలో ఉందని.. మీడియాకు తెలియజేశారన్నారు. అయితే విషయం సున్నితమైనది కావడంతో పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని.. వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని అప్పట్లోనే ప్రకటించారన్నారు. ఇప్పుడు తాజాగా... శారదా పీఠంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబరు 90లో మొత్తం 72 సెంట్ల స్థలం ఉండగా అందులో 22 సెంట్లు ఆక్రమణకు గురైందని పెందుర్తి తాసిల్దార్ ఆనంద్ కుమార్ ప్రకటించారన్నారు. ఆక్రమిత స్థలంలో ఉన్న నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో సమాధానం చెప్పాలని.. శారదా పీఠం మేనేజర్ కు నోటీసు జారీ చేశారన్నారు.ఒకవేళ తగిన సంజాయిషీ ఇవ్వని పక్షం లో ఆక్రమణలను తొలగించడంతో పాటు అక్రమిత స్థలంలో ఉన్న ఆస్తులను జప్తు చేస్తామని ఆ నోటీసులో ఎంఆర్ఓ పేర్కొన్నారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో శారదా పీఠంలో విలువైన ఆస్తులు, డాక్యుమెంట్లు తరలిపోకుండా ఉండేందుకు పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎటువంటి గుర్తింపు లేని శారదా పీఠానికి అధిపతి అని చెప్పుకున్న స్వరూపనందకు.. వైయస్ జగన్ ప్రభుత్వానికి మధ్య క్విడ్ ప్రో కో జరిగిందన్నారు. ఇదే క్రమంలో భీమిలిలో కారు చౌకగా ఎకరా లక్ష రూపాయలు చొప్పున.. కోట్లాది రూపాయల విలువ చేసే భూములను వైయస్ జగన్ ప్రభుత్వం దారాదత్తం చేసిందన్నారు. స్తావించారు. ఆ భూముల వ్యవహారంపై కూడా తాము ఫిర్యాదులు చేసామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వైయస్ జగన్ ప్రభుత్వం శారదాపీఠం మధ్య జరిగిన అక్రమ కార్యక్రమాలకు సంబంధించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని బి.వి.రామ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.విలేఖరుల సమావేశం లో తెలుగు దేశం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి బోడేపూడి దొరబాబు, మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్యాం ప్రసాద్, లాడి కిషోర్ కుమార్, డాక్టర్ కే.సురేష్, పీతల అప్పారావు, దువ్వి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఊరికి ఏమైంది...

కాకినాడ, మార్చి 25, ఒకరికి కాదు.. ఇద్దరికి కాదు.. ఏకంగా గ్రామంలో సుమారు 200 మందికి పైబడే కేన్సర్ వ్యాధి లక్షణాలు నిర్ధారణ అవ్వడం కలవరానికి గురిచేస్తోంది.. వైద్యపరీక్షల ద్వారా 23 మందికి కేన్సర్‌ను గుర్తించిన అధికారులు గ్రామంలో ఉన్న పరిస్థితిని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతితోపాటు ఉన్నతాధికారులకు వివరించారు.. ఇంకా గ్రామంలో ఎంతమందికి క్యాన్సర్ ఉందో తెలుసుకునే ప్రయత్నంలో నిమగ్నమైన అధికారులు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు.. ప్రాధమికంగా గ్రామంలో చాలా మంది చిన్నారుల్లో కూడా కాలేయ సంబందిత వ్యాధులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది.. ఇదిలా ఉంటే బలభద్రపురంలో క్యాన్సర్ కోరల్లో ప్రజలు చిక్కుకుంటున్న పరిస్థితిపై అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో కూడా ప్రస్తావించడంతో దీనిపై ప్రభుత్వ, అధికార యంత్రాంగం కూడా ప్రత్యేక దృష్టిసారించిన పరిస్థితి కనిపించింది.. బలభద్రపురం గ్రామంలో క్యాన్సర్ కోరలు చాస్తోందన్న వార్త గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. తమ ఒంట్లో ఏ క్యాన్సర్ రాకాసి ఉందోనన్న అనుమానాలు ఆ గ్రామస్తుల మాటల్లో కనిపిస్తున్నాయి.. ఎందుకంటే ఈగ్రామంలోనే ఇప్పటికే 23 మంది క్యాన్సర్ బారిన పడడం గమనార్హం. ఇంకా సుమారు 200 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు సమాచారం. అయితే అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించకపోయినప్పటికీ తూర్పు గోదావరి జిల్లా వైద్యశాఖ, కాకినాడ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందాలు సారధ్యంలో గ్రామంలో 32 బృందాలుగా సర్వే చేస్తున్నారు.. అయితే ఇప్పటికే గ్రామంలో 23 మంది క్యాన్సర్ చికిత్సలో ఉండగా మరికొంత మందికి ఈ వ్యాధి ఉందన్న సమాచారంతో గ్రామంలో తీవ్ర భయాందోళన పరిస్థితి నెలకొంది.. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ పరిధిలోకి వచ్చే భలభద్రపురం గ్రామంలోనే గ్రాసిమ్ కెమికల్ ఇండస్ట్రీతో పాటు ఇతర పరిశ్రమలున్నాయి.. వీటినుంచి వెలువడే కాలుష్య వల్లనే గ్రామంలో ఈ భయంకర పరిస్థితులు నెలకొన్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు భూగర్భంలో డంపింగ్ చేయడం వల్ల భూగర్భజలాలు కాలుష్యకాసారాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. బలభద్రపురం గ్రామంలో సుమారు 10 వేల మంది జనాభా ఉండగా ఎవ్వరిని కదిపినా క్యాన్సర్ కలవరం స్పష్టంగా కనిపిస్తోంది.. ఏప్రిల్

## గ్రామంలో ప్రతి ఇంటిలో క్యాన్సర్ పేషంట్

2022లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలభద్రపురం శివారు ప్రాంతంలో గ్రాసిమ్ ఇండస్ట్రీను ప్రారంభించారు.. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బలభద్రపురంలో క్యాన్సర్ కోరలు చాస్తోందని తన ప్రసంగంలో ప్రస్తావించారు. దీనిపై వైద్యఆరోగ్యశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకపోతే ఇప్పటికే గ్రామంలో చాలా మంది క్యాన్సర్ బారిన పడ్డారని, మరింత మందికి ఈ వ్యాధి ఉండే అవకాశం లేకపోలేదని, గ్రామంలో తక్షణ చర్యలు చేపట్టి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు క్యాన్సర్ కారకాలను గుర్తించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు వైద్యఆరోగ్యశాఖ మంత్రికి విన్నవించారు..చర్యలకు ఉపక్రమించిన ఆరోగ్యశాఖతూర్పుగోదావరి జిల్లా బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల కలకలంపై రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. బలభద్రపురంలో అత్యధిక క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని అనపర్తి ఎమ్మెల్యే అసెంబ్లీలో పేర్కొన్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దీంతో వెంటనే 31 మెడికల్ టీమ్ లను అక్కడికి పంపామన్నారు.నాన్ కమ్యూనకబుల్ 3.0 సర్వేలో భాగంగా నాన్ కమ్యూనకబుల్ డిసిజ్ క్యాన్సర్ స్క్రీనింగ్ మొదలు పెట్టామని వెల్లడించారు. ఇప్పటివరకు కోటి 93 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించగా వీరిలో లక్ష 45వేల 649 మంది వేర్వేరు క్యాన్సర్లతో భాదపడుతున్న అనుమానిత కేసులు వచ్చాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు."బలభద్రపురానికి సంబంధించి 10800 మంది జనాభాలో 3500 ఇళ్లు ఉన్నాయి. వీరిలో 2803 ఇళ్ల వద్దకు వెళ్లి 8830 మందికి పరీక్షలు చేయగా 38 కేసులు బయటపడ్డాయి. దీనిలో గతంలో క్యాన్సర్ ఉన్న కేసులు ఉన్నాయి. భారత్ లో 14 లక్షల 13 వేల కొత్త కేసులు వచ్చాయి. లక్ష జనాభాకు 367 మంది అంటే 10 వేలు జనాభా ఉన్న బలభద్రపురంలో 32 కేసులు ఉన్నాయి.అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాం. ఆయన అసెంబ్లీలో మాట్లాడటంతో మీడియాలో హైలెట్ అయ్యి అందరికీ తెలిసింది. అనపర్తి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుంటే లక్షా 19వేల మందికి స్క్రీనింగ్ చేయగా 736 సస్పెక్టెడ్ కేసులు వచ్చాయి. క్యాన్సర్ ట్రీట్ మెంట్ ను 2022-25 మధ్య ఎన్టీఆర్ వైద్య సేవ కింద లక్ష 13 వేల 363 మందికి చికిత్స చేశారు. బలభద్రపురంలో క్యాన్సర్ అనుమానిత కేసులు అసాధారణంగా పెరగలేదు. స్క్రీనింగ్ ట్రైన్డ్ సీహెచ్ సెంటర్లలో ఉండే వారు చేస్తారు. ఆశా వర్కర్లు కాదు" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.కృష్ణబాబు- ప్రిన్సిపల్ సెక్రటరీ, వైద్యారోగ్య శాఖక్యాన్సర్ ను కన్ ఫామ్ చేయడానికి చేసే పరీక్ష బయాప్సీ మాత్రమే. మిగిలిన పరీక్షలన్నీ రూలౌట్ చేయడానికే. కేజీహెచ్, గుంటూరు, కర్నూలులో క్యాన్సర్ ట్రీట్ మెంట్ సౌకర్యాలు ఉన్నాయి. తొలి స్టేజ్ లో డయాగ్నోజ్ చేస్తే లైఫ్ స్పాన్ ను పెంచుకోవచ్చు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు కూడా ఓ టీంను బలభద్రపురం పంపారు. పర్యావరణ అంశాలు క్యాన్సర్ కు కారణం అంటే లంగ్స్, స్కిన్ ఎఫెక్ట్ కావాలి. అక్కడ డయాగ్నోజ్ కాలేదు. ఇదే అంశంపై సీఎం కూడా రివ్యూ చేశారు.

# పవన్ ప్లాన్ పక్కాగానే ఉందే...



ఏలూరు, మార్చి 25, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యూహం అదేనా? పదే పదే చంద్రబాబు నాయుడును పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పడం వెనక కారణమేమై ఉంటుందన్న దానిపై ఆంధ్రప్రదేశ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఆయన ఒక స్ట్రాటజీ ప్రకారమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ముందుచూపుతోనే ఈ కామెంట్స్ తరచూ చేయడం వెనక కూడా దూరదృష్టి ఉందని అంటున్నారు. చంద్రబాబు నాయుడు పట్ల తనకున్న అభిమానాన్ని పవన్ కల్యాణ్ చెబుతుంటే భవిష్యత్ లో తనకు టీడీపీ అనుకూలురు మద్దతు కూడా లభిస్తుందన్న కారణంతోనే చంద్రబాబు పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని పదే పదే కోరుతున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ఒక రకంగా టీడీపీ శ్రేణులకు, నేతలకు కూడా కొంత ఇబ్బందికరంగా మారాయని చెప్పాలి. ఎందుకంటే చంద్రబాబు తమ అధినేత అయినప్పటికీ వారంతా నారా లోకేశ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. నారా లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలన్న డిమాండ్ ఇటీవల కాలంలో ఊపందుకుంది. చిన్న స్థాయి నేతల నుంచి సీనియర్ నేతల వరకూ నారా లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలని అంటున్నారు. అయితే అందుకు జనసేన క్యాడర్ నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నారా లోకేశ్ కు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పదవి ఇవ్వడమేంటని సోషల్ మీడియాలో ప్రశ్నించారు.అయితే చంద్రబాబును పదే పదే పొగడటంతో పాటు ఆయనే పదిహేనేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకోవడం వెనక కూడా పవన్ కల్యాణ్ వ్యూహమేనంటున్నారు. తన వ్యాఖ్యలతో నారా లోకేశ్ డిప్యూటీ సీఎం పదవికి చెక్ పెట్టడమే కాకుండా, దరిదాపుల సమయంలో నారా లోకేశ్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించకూడదనే పవన్ కల్యాణ్ ఇలా చంద్రబాబును సీఎంగా కొనసాగాలంటున్నారన్న రాజకీయ విశ్లేషణలు మొదలయ్యాయి. దీనివల్ల టీడీపీ సానుభూతి పరులతో పాటు ఆ ఓటు బ్యాంకు కూడా తనకు భవిష్యత్ లో అండగా నిలుస్తుందన్న భావన ఆయనలో ఉందన్నారు. అందుకే చంద్రబాబు నాయుడుప పదిహేనేళ్ల సీఎం అంటూ పదే పదే వ్యాఖ్యలు చేస్తూ పవన్ టీడీపీలో కొందరి మైండ్స్ ను బ్లాంక్ చేస్తున్నారంటున్నారు. చంద్రబాబు నాయుడు కూడా పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలకు ఖుషీ అవుతున్నారు. తనకు అండగా పవన్ కల్యాణ్ ఉంటారన్న నమ్మకంతో ఆయన జనసేనకు కూడా మంచి ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలున్నాయి. అదే సమయంలో నేతలు అక్కడకక్కడా ఇబ్బంది పెట్టినా పవన్ కల్యాణ్ అండ తనకు అవసరమని భావిస్తున్న చంద్రబాబు పవన్ కల్యాణ్ విషయంలోనూ భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ పరంగా చర్యలు తీసుకునే అవకాశాలున్నాయి. దీంతో పాటు బీజేపీని కూడా టీడీపీతో కలసి ప్రయాణం చేసేందుకు పవన్ కల్యాణ్ ఉపయోగపడతారని, కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వీలవుతుందన్న అంచనాల్లో చంద్రబాబు ఉన్నారని చెబుతున్నారు.

# శాపంగా మారిన సిన్సియారిటీ...


గుంటూరు, మార్చి 25, సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణకు ఇక మంత్రి పదవి దక్కే అవకాశాలు లేవు. ఎందుకంటే ఇప్పటికే కాపు సామాజికవర్గం కోటాలో అనేక మంది ఉండటంతో ఆయనకు ఈ టర్మ్ లో మంత్రిపదవి దక్కడం అనేది అసంభవమేనని చెప్పాలి. ఇటు జనసేన, అటు బీజేపీ, మరొకవైపు టీడీపీలోనూ కాపు సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎమ్మెల్సీ పదవుల విషయంలోనూ, మంత్రి పదవుల విషయంలోనూ కాపులకే ఈ మూడు పార్టీలు ఇప్పటికే ప్రాధాన్యత ఇచ్చాయి. దీంతో కన్నా లక్ష్మీనారాయణకు ఒకవేళ విస్తరణ జరిగినా మంత్రి పదవి దక్కే అవకాశం దాదాపు శూన్యమనే చెప్పాలి. ఎందుకంటే చంద్రబాబు కేబినెట్ లో ఇప్పటికే నలుగురు కాపు సామాజికవర్గానికి చెందిన వారుండటంతో పాటు నాగబాబుకు కూడా మంత్రి పదవి ఇస్తే ఐదుగురు అవుతారు. పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్ జనసేన నుంచి మంత్రి వర్గంలో ఉండగా, నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ టీడీపీ నుంచి ఉన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ పోస్టుల్లోనూ జనసేన నాగబాబుకు అవకాశమివ్వగా, బీజేపీ అదే సామాజికవర్గానికి చెందిన సోము వీర్రాజుకు ఇచ్చింది. ఇక కేబినెట్ లో ఉన్న నిమ్మల రామానాయుడు,నారాయణలు ఇద్దరూ చంద్రబాబుకు అత్యంత ఇష్టులు.నమ్మకమైన నేతలు. వారిని కాదని మరొక కాపు సామాజికవర్గం నేతకు మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదు. అందుకే కన్నా లక్ష్మీనారాయణ కు మంత్రి పదవి దక్కే అవకాశాలు దాదాపు మూసుకుపోయినట్లేనని ఏపీ పాలిటిక్స్ తెలిసిన వారు ఎవరైనా చెప్పక తప్పదు. సీనియర్ మోస్ట్ నేత అయిన కన్నా లక్ష్మీనారాయణ కాంగ్రెస్ లో ప్రభుత్వం ఏర్పడినప్పుడల్లా గుంటూరు జిల్లా కోటా కింద మంత్రి అయ్యే వారు. సీనియారిటీ మాత్రమే కాకుండా సామాజికవర్గం కూడా అదనపు బలం అయి కన్నా లక్ష్మీనారాయణకు ప్రతిసారీ మంత్రి పదవి దక్కేది. కానీ ఈసారి పార్టీలు మారినా, అధికారంలోకి వచ్చినా ఫలితం కనిపించడం లేదు. కన్నా లక్ష్మీనారాయణ రాష్ట్ర విభజనకు ముందు కూడా మంత్రివర్గంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. కానీ రెండేళ్ల తర్వాత ఆయనను పదవి నుంచి తొలగించడంతో మనస్తాపం పొందిన కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలో చేరారు. కన్నా లక్ష్మీనారాయణ జనసేనలో చేరతారని అనుకున్నా అనూహ్యంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కోడెల కుటుంబాన్ని కాదని సత్తెనపల్లి టిక్కెట్ ఇచ్చారు. ఇక అధికారంలోకి రాగానే తనకు మంత్రి పదవి గ్యారంటీ అనుకున్నారు. జిల్లా కోటాలోనూ... కానీ టీడీపీ కోటాలో దక్కించుకున్న ఇద్దరిలో నిమ్మల రామానాయుడు కాపు సామాజికవర్గమైనా మూడుసార్లు గెలిచి పార్టీకోసం అత్యంత నమ్మకంగా పనిచేశారు. పొంగూరు నారాయణను చంద్రబాబును వేరు చేసిచూడలేం. కాపు సామాజికవర్గంలో ఎక్కువ మంది నేతలుండటం వల్ల కన్నా లక్ష్మీనారాయణకు మంత్రి పదవి దూరమయిందనే అనుకోవాలి. ఆయన కూడా ఇక మంత్రి పదవి పై ఆశలు వదులుకున్నట్లే కనిపిస్తుంది. అందుకే పెద్దగా పార్టీలోనూ యాక్టివ్ గా ఈ మధ్యకాలంలో కనిపించడం లేదు. దీంతోపాటు గుంటూరు జిల్లా నుంచి నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్ కేబినెట్ లో ఉండటంతో జిల్లా కోటాలోనూ అసాధ్యమనే చెప్పాలి. అందుకే కన్నాకు పాపం.. సీనియారిటీ కంటే సిన్సియారిటీ శాపంగా మారిందనే చెప్పాలి.

# నల్లమల్లలో అలా నడుచుకుంటూ...

కర్నూలు, మార్చి 25, నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు ఈనెల 27 నుంచి 31 వరకు వైభవంగా జరగనున్నాయి ఈ నేపథ్యంలో దేవాదిదేవుడిని తనివితీరా దర్శించుకునేందుకు నల్లమల అడవి మార్గం గుండా కాలినడకన పాదయాత్రగా కన్నడ భక్తులు వేలాది తరలివస్తున్నారు. నల్లమల అంతా ఓంకారనాదంతో ప్రతిధ్వనిస్తోంది. ఉగాది పర్వదినం సమీపిస్తుండటంతో శ్రీ గిరి మల్లయ్యను ధ్యాన మల్లన్న తండ్రి అదుకో అంటూ ఆర్తితో పిలుస్తూ శ్రీగిరి కొండకు చేరుకుంటున్నారు. నల్లమల అరణ్యం గుండా కాలినడకన వస్తున్న వారికి దేవస్థానం పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించింది. ఆత్మకూరు సమీపంలోని వెంకటాపురం గ్రామం వద్ద మంచినీటి సౌకర్యం గతం కంటే బాగుందని అయితే అటవీ మార్గం మధ్యలో కొద్దిగా ఇబ్బంది ఉన్న ఏర్పాట్లు బాగున్నాయని కన్నడ భక్తులంటున్నారు. నల్లమల బాటలన్నీ మల్లన్న సన్నిధి వైపే కన్నడ భక్తుల భజనలతో మార్మోగుతున్న శ్రీశైలం మరోపక్క వైద్య సదుపాయాలు బాగున్నాయని అడవి మార్గంలో బీమకొలను మీదుగా కొండెక్కి కన్నడిగులు పాదయాత్రగా నడుచుకుంటూ వస్తున్న నేపద్యంలో దేవస్థానం అధికారులు లక్షలు ఖర్చుపెట్టి కాలినడకన నల్లమల నుంచి వచ్చే కన్నడ భక్తులకు వైద్య సౌకర్యాలు కల్పించారు.పాదయాత్ర భక్తుల కోసం అడవిమార్గంలో రాళ్లు రప్పలు లేకుండా కాలినడకన వచ్చే భక్తులకు







ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి వెంట ట్రాక్టర్లతో నీరు చల్లుతున్నారు. భక్తులకు మార్గమధ్యలో దేవస్థానం సహకారంతో స్వచ్ఛంద సేవకర్తలతో అన్నదాన ఏర్పాటు చేశారు. కన్నడ భక్తులు శ్రీశైలం శ్రీ భ్రమరాంబికాదేవిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి ఆడపడుచును తనివితీరా చూసేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా మండుటెండలో ఎంతో భక్తి శ్రద్ధలతో వెంకటాపురం నుంచి దట్టమైన అటవీప్రాంతంలో సుమారు 40 కిలోమీటర్లు నడుచుకుంటున్న వస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

గుంటూరు, మార్చి 25, చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజని, నరసరావుపేట టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు మధ్య పరస్పర ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. వైసీపీలో హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా మొన్న విడదల రజిని తన నియోజకవర్గంలో స్టోన్ క్రషర్స్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేశారంటూ ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ంఅః కేసులు నమోదు చేసింది. రేపో మాపో విడదల రజని అరెస్టు తప్పదు అంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై భగ్గుమన్న రజని టిడిపి నేతలపై ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు తనపై కక్ష కట్టారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. స్థానికంగా ఉన్న స్టోన్ క్రషర్ యజమాని నుండి రెండు కోట్లకు పైగా డబ్బులు వసూలు చేశారనేది ఆమెపై ఉన్న ఆరోపణ.మాజీ మంత్రి విడదల రజని చేసిన ప్రధాన ఆరోపణ తన కుటుంబాన్ని ప్రస్తుత ఎంపీ లావు కృష్ణదేవరాయులు టార్గెట్ చేశారని తన ఫోన్ కాల్ డేటాను సేకరించే ప్రయత్నం కూడా గతంలోనే చేశారని జర్మనీలో ఉంటున్న తన మరిది ని కూడా కేసుల్లో ఇరికించే కుట్ర జరుగుతుందని. నిజానికి ఒకప్పుడు కృష్ణదేవరాయలు కూడా వైసిపి ఎంపిగానే ఉండేవారు. అప్పటినుంచే వారిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయి. 2020లో గురజాల పోలీస్ స్టేషన్లో తనకు అవమానం జరిగిందని దాని వెనక అప్పటి వైసీపీ ఎంపీ కృష్ణదేవరాయల అధికార దుర్వినియోగం ఉందని రజని ఆరోపించారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు నేపథ్యంలో కృష్ణదేవరాయలు టిడిపిలోకి రావడం నరసరావుపేట ఎంపీగా గెలుపొందడం జరిగిపోయింది. మరోవైపు వైసీపీ ఓటమి పాలయ్యింది. అప్పటినుంచి తనను కేసుల్లో ఇరికించే కుట్రలు ఎక్కువ అవుతున్నాయని విడదల రజని ఆరోపిస్తున్నారు. తనపై విడదల రజని చేసిన ఆరోపణలకు ఢిల్లీలో ఎంపీ లావు కృష్ణ దేవరాయలు కౌంటర్ ఇచ్చారు. తనకు బూతులు రావని, మాజీ మంత్రి రజినీలా అబద్ధాలు ఆడడం రాదని ఆయన అన్నారు. రజిని కాల్ డేటా సేకరించి ప్రయత్నం తాను చేయలేదని తన ఇంట్లో కూడా మహిళలు ఉన్నారని వాళ్ళకో న్యాయం రజనీ కో న్యాయం అంటూ ఉండదని చెప్పుకొచ్చారు. రజినీ మాటలు వెనక ఎవరున్నారో తనకు తెలుసని చెప్పిన కృష్ణదేవరాయలు ఎవరో స్టోన్ క్రషర్ యజమాని ఇచ్చిన కంప్లైంట్ కు తనకు సంబంధం ఏంటని అన్నారు. తమ చాలా ఏళ్లుగా విద్యాసంస్థలు నడుపుతున్న ప్రభుత్వం నుంచి భూమిని తీసుకున్న సందర్భమే లేదని అన్నారు. పది రోజుల క్రితం విడదల రజని ఒక మధ్యవర్తి ద్వారా కేసులు నుంచి తనని తప్పించమని రాయబారం నడిపిన మాట వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. స్టోన్ క్రషర్ యజమాని నుండి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన మాట నిజమో కాదో రజిని చెప్పాలని ఆయన అన్నారు.చేసిందంతా చేసి ఇప్పుడు ఇలా తనపై విమర్శలు చేయడం కరెక్ట్ కాదని చట్టం తన పని తాను చేసుకు పోతుందని కృష్ణదేవరాయలు మాజీ మంత్రికి కౌంటర్ ఇచ్చారు. తను వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా ఎవ్వరి పైనా ఎలాంటి విమర్శలు చేయలేదని తనను అనవసరంగా రెచ్చగొట్టొద్దని ఆయన స్పష్టం చేశారు. మరి రానున్న రోజుల్లో ఈ వివాదం ఇంకెన్ని టర్న్లు తీసుకుంటుందో చూడాలి.

# కర్నూలు మేయర్ పీఠంపై కన్ను

కర్నూలు, మార్చి 25,కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ లో రాజకీయం రసవత్తరంగా మారబోతోంది. మేయర్ పీఠంపై కన్నేసిన టీడీపీ త్వరలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. మార్చి 19తో మేయర్ పదవీ కాలం నాలుగేళ్లు పూర్తి కావడంతో ప్రస్తుత మేయర్ పై అవిశ్వాసం పెట్టే దిశగా టీడీపీ వ్యూహాలు రచిస్తోంది. ఇక కర్నూలు మేయర్ కార్పొరేషన్ లో 52 కార్పొరేటర్లకు గాను ప్రస్తుతం టీడీపీకి ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిపి 24 మంది సభ్యులు ఉన్నారు.గతంలో 52 లో 43 డివిజన్లు గెలిచిన వైసీపీ.. మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. అయితే ఇటీవల ఆరుగురు కార్పొరేటర్లు టీడీపీతో టచ్ లో ఉన్నట్లు సమాచారం. దీంతో ఈ ఆరుగురు వైసీపీకి దూరమైతే ఆ పార్టీ సంఖ్యా బలం 37కి పడిపోనుంది. ఈ క్రమంలో మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు టీడీపీ పావులు కదుపుతోంది. పీఠాన్ని కోల్పోకుండా ఉండేందుకు వైసీపీ వ్యూహాలు రచిస్తోంది.కర్నూలు నగర మేయర్ పదవీ కాలం నాలుగేళ్లు పూర్తైంది. దీంతో టీడీపీ కూటమి మేయర్ పీఠాన్ని దక్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. మేయర్ గా బీవై రామయ్య పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కూటమి సన్నద్ధమైంది. మూడు నియోజకవర్గాలకు సంబంధించిన కార్పొరేటర్లు కర్నూలు నగరానికి ఉన్నారు.మొత్తం 52 కార్పొరేటర్లు ఉన్నారు. 36 మంది కర్నూలు నగరానికి సంబంధించిన వారు, 16 మంది పాణ్యం నియోజకవర్గం, ముగ్గురు కోడుమూరు నియోజకవర్గానికి చెందిన వారు ఉన్నారు. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ఉన్నారు. గతంలో 43 మంది కార్పొరేటర్లతో వైసీపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మేయర్ దింపేసి పీఠాన్ని దక్కించుకోవాలని కూటమి చూస్తోంది. 28 మంది కార్పొరేటర్ల బలం ఉంటే మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

# వైకాపా నేత ఇంటిపై దాడి

అనంతపురం,అనంతపురం జిల్లా గుత్తి పట్టణం లో టిడిపి నేతలు జక్కలచెరువు ప్రతాప్ వర్గం హల్చల్ సృష్టించారు. పట్టణంలోని వైసీపీకి చెందిన మాజీ ఎంపీపీ కోనా మురళీధర్ రెడ్డి ఇంటి పై కర్రలు రాడ్లతో దాడి చేశారు. పలువురు స్థానికులు చూస్తుండ గానే వైసిపి నేత కోన మురళీధర్ రెడ్డి ఇంటిపై రాళ్లతో ఇంటి తలపు లు అద్దాలు ధ్వంసం చేసి ఇంటి బయట ఉన్న కారుకు అద్దాలు పగలగొట్టి ధ్వంసం చేసి హల్చల్ చేశారు. అంతటితో ఆగకుండా ఎవరైనా చూసినట్లు చెప్తే చంపే స్తామంటూ స్థానికులు బెదిరించి నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన సమయంలో ఇంటి యజమాని ఇంటిలో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.అయితే ఘటన జరగక మునుపే గుత్తి సీఐ వెంకటేశ్వర్లు ఇంటికెళ్లొద్దంటూ వైసీపీ నేతను హెచ్చరించడం సీఐ చెప్పిన కాసేపటి తర్వాతే టిడిపినేతలు ఇంటిపై దాడి చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. అదేవిధంగా జక్కలచెరువు ప్రతాప్ వర్గం పెద్ద ఎత్తున భూములను కబ్జాలు చేస్తూ చెరువుల్లో అక్రమంగా ఇసుకను తరలించడం మండల పరిధిలో పెద్ద ఎత్తున పేకాట స్థావరాలను కూడా ఏర్పాటు చేసినట్లు అనేక ఆరోపణలు కూడా ఉన్నాయి వీటిని దృష్టిలో ఉంచుకొని గొడవల ను నివారించాల్సిన గుత్తి సీఐ వైసీపీ నేతను బెదిరించడం ప్రజల్లో తీవ్ర చర్చనీయంశంగా మారింది. టిడిపి నేతలు ఎక్కడైనా రౌడీయిజానికి పాల్పడితే అలాంటి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించడం జరిగింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి నేతలకు రౌడీ పాలన చెయ్యెద్దు అని చెబుతున్న ఇలాంటి టిడిపి నేతలు రౌడీయిజం చేయడం పై పలువురు ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# స్పోర్ట్స్ న్యూస్

## ఢిల్లీతో మ్యాచ్‌లో లక్నో ఓటమి.. సోషల్ మీడియాలో రిషబ్ పంత్, సంజయ్ గోయెంకా వీడియో వైరల్..!



అశుతోష్ శర్మ అద్భుతమైన బ్యాటింగ్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ వికెట్ తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌ను ఓడించింది. ఢిల్లీ జట్టు 210 పరుగుల లక్ష్యాన్ని మరో మూడు బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. అశుతోష్ 31 బంతుల్లో 66 పరుగుల చేసి లక్నో ఢిల్లీని విజేతగా నిలిపాడు. లక్నో ఓటమి తర్వాత ఫ్రాంచైజీ ఓనర్ సంజయ్ గోయెంకా, హెడ్‌కోచ్ జస్టిన్ లాంగర్‌తో కెప్టెన్ రిషబ్ పంత్ మాట్లాడాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైర్ అయ్యింది. ఓటమి తర్వాత పంత్‌కు సంజీవ్ గోయెంకా వార్నింగ్ ఇచ్చినట్లు పలువురు కామెంట్ చేశారు. గతంలో లక్నో కెప్టెన్‌గా వ్యవహరించిన కేఎల్ రాహుల్ పరిస్థితితే.. పంత్‌కు సైతం ఎదురవుతుందంటూ పలువురు పేర్కొంటున్నారు. గోయెంకా కారణంగా ఏ కెప్టెన్ అయినా అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోను పరిశీలిస్తే.. రిషబ్ పంత్.. సంజీవ్ గోయెంకాకు ఏదో వివరిస్తున్నట్లు కనిపిస్తున్నది. వీడియోలో రిషబ్ పంత్ సీరియస్ నెస్ చూస్తుంటే సంజీవ్ గోయెంకా జట్టు ప్రదర్శనపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా అనిపిస్తున్నది. ఢిల్లీతో జరిగిన మ్యాచ్ తర్వాత గోయెంకా మైదానంలోకి వచ్చి కెప్టెన్‌తో మాట్లాడడం కనిపించింది. ఆయన గతంలోనూ ఇదే తరహాలో వ్యవహరించారు. 2024 సీజన్‌లో అప్పటి లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్‌తో ప్రవర్తించిన తీరు విధితమే. ఆ తర్వాత లక్నో జట్టును వీడిన కేఎల్ రాహుల్ ఢిల్లీ జట్టులోకి చేరాడు. కెప్టెన్సీ అవకాశం వచ్చిన ఒప్పుకోలేదని.. సంజయ్ గోయెంకా వ్యవహారం భారీగానే ప్రభావం చూపిందని పేర్కొంటున్నారు. 2024లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్‌ను పది వికెట్ల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో ఓటమి తర్వాత గోయెంకా మైదానంలోకి వచ్చి కేఎల్ రాహుల్‌ను అందరి ముందే తిట్టగా.. ఆ తర్వాత పెద్ద గొడవే జరిగింది.జెడ్డాలో జరిగిన వేలానికి ముందు లక్నో రాహుల్‌ను విడుదల చేసింది. లక్నో జట్టు రిషబ్ పంత్‌ను వేలం రూ.27కోట్లకు తీసుకుంది. ఐపీఎల్ హిస్టరీలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా పంత్ నిలిచాడు. సోమవారం జరిగిన ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో లక్నో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసింది. 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్ 36 బంతుల్లో ఆరు ఫోర్లు, ఆరు సిక్సర్లతో 72 పరుగులు చేశాడు. నికోలస్ పూరన్ 30 బంతుల్లో ఆరు ఫోర్లు, ఏడు సిక్సర్లతో 75 పరుగులు చేశాడు. ఢిల్లీతో మ్యాచ్‌లో ఆరు బంతులు ఆడిన పంత్ డకౌట్ అయ్యాడు. ఢిల్లీ క్యాపిటల్స్ 19.3 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసి ఒక వికెట్ తేడాతో మ్యాచ్‌ను గెలిచింది. అశుతోష్ కాకుండా విప్రజ్ నిగమ్ 15 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 39 పరుగులు చేయగా.. ఫాఫ్ డు ప్లెసిస్ 29 పరుగులు, కెప్టెన్ అక్షర్ పటేల్ 22 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 34 పరుగులు చేశారు.

## కుల్దీప్ యాదవ్‌ను క్రీజు నుంచి నెట్టేసిన పంత్.. ఈ ఫన్నీ వీడియో చూశారా?

లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో పెద్దగా ఏమీ రాణించలేదు. తన మాజీ ఐపీఎల్ జట్టుతో ఆడుతున్న రిషబ్ పంత్ బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. తన కెప్టెన్సీ సమయంలో కొన్ని పెద్ద తప్పులు కూడా చేశాడు. ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ చివరి ఓవర్‌లో లక్నో సూపర్ సూపర్ జెయింట్స్ ను ఒక వికెట్ తేడాతో ఓడించింది.ఆఅ లబ బూఉ: ఐపీఎల్‌లో అరంగేట్ర మ్యాచ్‌లోనే అదరగొట్టేశాడు.. ఎవరు ఇతడు?ఆఅ లబ బూఉ: ఐపీఎల్‌లో అరంగేట్ర మ్యాచ్‌లోనే అదరగొట్టేశాడు.. ఎవరు ఇతడు?చివరి క్షణాల్లో మ్యాచ్ చాలా ఉత్కంఠభరితంగా మారింది.



ఈ క్రమంలో రెండు జట్లపై ఒత్తిడి ఉంది. వీటన్నింటి మధ్య రిషబ్ పంత్, కుల్దీప్ యాదవ్ స్టేడియంలో సరదాగా కనిపించారు. వారిద్దరికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో రిషబ్ పంత్ కుల్దీవ్ ను క్రీజులో నుంచి తోస్తున్నట్లు కనిపిస్తోంది.లక్నో తరఫున రవి బిష్ణోయ్ 18వ ఓవర్ వేస్తున్నాడు. రవి బిష్ణోయ్ వేసిన ఓవర్ రెండో బంతిని కుల్దీప్ యాదవ్ కొట్టబోయాడు. కానీ ఆ బంతి వికెట్ కీపర్ రిషబ్ పంత్ చేతిలోకి వెళ్లింది. అతను స్టంప్స్ పైకి కొట్టడానికి ప్రయత్నించాడు. కానీ కుల్దీప్ క్రీజులోనే ఉన్నాడు. ఆ తర్వాత రిషబ్ పంత్ సరదాగా కుల్దీప్ ను క్రీజు నుంచి బయటకు నెట్టేసి వికెట్స్ పై ఉన్న బెయిల్స్ కింద పడేశాడు. ఇద్దరి మధ్య జరిగిన ఈ ఫన్నీ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. నికోలస్ పూరన్(75), మిచెల్ మార్ష్(72) చెలరేగి ఆడడంతో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ కు 210 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఢిల్లీ జట్టు మొదట్లో తడబడింది. కానీ ఈ ఉత్కంఠభరిత పోరులో చివరకు ఢిల్లీ మ్యాచ్ గెలిచింది. చివరి ఓవర్ లో అశుతోష్ శర్మ(66×) సిక్సర్ బాదడంతో మూడు 3 బంతులు మిగిలి ఉండగానే ఢిల్లీ విజయం సాధించింది.

## అతని వల్లే గెలిచే మ్యాచ్‌లో ఓడాం: రిషభ్ పంత్

యువ ప్లేయర్ విప్రజ్ నిగమ్ అసాధారణ బ్యాటింగ్‌తోనే గెలవాల్సిన మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో వైజాగ్ వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఒక్క వికెట్ తేడాతో ఓటమిపాలైంది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో అనవసర తప్పిదాలతో లక్నో మూల్యం చెల్లించుకుంది. ఢిల్లీ లోయారార్డర్ సంచలన బ్యాటింగ్‌తో తీవ్ర ఒత్తిడికి గురైంది.ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రిషభ్ పంత్.. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకుంటామని చెప్పాడు. 'మా టాపార్డర్ బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. ఈ వికెట్‌పై ఇది మంచి స్కోర్. జట్టుగా మేం ప్రతీ మ్యాచ్‌లో సానుకూల అంశాలను తీసుకుంటాం. ప్రతీ మ్యాచ్‌లో తప్పిదాల నుంచి గుణపాఠం నేర్చుకుంటాం. బేసిక్స్ తగ్గట్లు సరిగ్గా ఆడితేనే టీమ్ భవిష్యత్తు కూడా బాగుంటుంది.ఆరంభంలోనే మేం వికెట్లు తీసాం. కానీ ఈ వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని మాకు తెలుసు. ఢిల్లీకి రెండు కీలకమైన భాగస్వామ్యాలు దక్కాయి. స్టబ్స్, అషుతోష్‌తో పాటు మరో కుర్రాడు(విప్రజ్ నిగమ్) అద్భుతంగా ఆడాడు. అతనే అసాధారణ బ్యాటింగ్‌తో మా విజయవకాశాలను దెబ్బతీసాడు. మేం ఇంకాస్త మెరుగ్గా మా ప్రణాళికలను అమలు చేయాల్సింది.మేం ఒత్తిడికి లోనయ్యాం. ఇప్పుడిప్పుడే సెట్ అవుతున్నాం. ఈ మ్యాచ్‌లో మాకు చాలా సానుకూల అంశాలు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో లక్ కూడా కీలక పాత్ర పోషించింది. మోహిత్ శర్మను స్టంపౌట్ చేసే అవకాశం చేజారింది. అయితే క్రికెట్‌లో ఇవన్నీ సహజమే. ఇలాంటి వాటిపై ఫోకస్ పెట్టకుండా మెరుగ్గె క్రికెట్ ఆడాలి.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు. ఆఖరి ఓవర్‌లో మోహిత్ శర్మను స్టంపౌట్ చేసే అవకాశాన్ని రిషభ్ పంత్ చేజార్చాడు. ఈ స్టంపౌట్ చేసి ఉంటే ఢిల్లీ ఆలౌటై.. లక్నో గెలిచేది.ఆఅ లబ బూఉ: ఐపీఎల్‌లో అరంగేట్ర మ్యాచ్‌లోనే అదరగొట్టేశాడు.. ఎవరు ఇతడు?"ఆఅ లబ బూఉ: ఐపీఎల్‌లో అరంగేట్ర మ్యాచ్‌లోనే అదరగొట్టేశాడు.. ఎవరు ఇతడు?"ఈ మ్యాచ్ ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 209 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 19.3 ఓవర్లలో 9 వికెట్లకు 211 పరుగులు చేసింది. అషుతోష్ శర్మ (31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సలతో 66 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. విప్రజ్ నిగమ్(15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలతో 39), ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో ఫోర్, 3 సిక్సలతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు.



## జోరు తగ్గని సన్‌రైజర్స్

### తొలి మ్యాచ్‌లోనే పరుగుల సునామీ



హైదరాబాద్: ఐపీఎల్ సీజన్18 తొలి మ్యాచ్‌లోనూ సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. కిందటి సీజన్ మాదిరిగానే ఈసారి కూడా పరుగుల వరద పారించారు. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రికార్డు స్థాయిలో 286 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లు జట్టుకు కళ్లు చెదిరే ఆరంభాన్ని అందించారు. అభిషేక్ 11 బంతుల్లోనే 24 పరుగులు చేశాడు. ఇక ట్రావిస్ 31 బంతుల్లోనే 67 పరుగులు చేసి ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. కిందటి సీజన్‌లో కూడా వీరు విధ్వంసక బ్యాటింగ్‌తో పెను ప్రకంపనలు సృష్టించారు. తాజా సీజన్ తొలి మ్యాచ్‌లోనే చెలరేగి ఆడి ప్రత్యర్థి టీమ్ బౌలర్లకు హెచ్చరిక జారీ చేశారు. రానున్న మ్యాచుల్లో వీరిని కట్టడి చేయడం ప్రత్యర్థి జట్ల బౌలర్లకు కష్టమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు టీమిండియా యువ సంచలంన ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన తొలి మ్యాచ్‌లోనే విధ్వంసక సెంచరీతో అలరించాడు. గతంలో ముంబై తరఫున ఆడిన ఇషాన్‌ను సన్‌రైజర్స్ యాజమాన్యం భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకుంది. మెగా వేలం పాటలో ఏకంగా రూ.15.50 కోట్లను వెచ్చించి ఇషాన్‌ను దక్కించుకుంది. సన్‌రైజర్స్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయం సరైందేనని ఇషాన్ తొలి మ్యాచ్‌లోనే నిరూపించాడు. అరంగేట్రం పోరులోనే విధ్వంసక సెంచరీతో చెలరేగి పోయాడు. ఈ ఇన్నింగ్స్‌తో తాను ఎంత ప్రమాదకర బ్యాట్‌మన్ అనేది ప్రత్యర్థి టీమ్ బౌలర్లకు చాటాడు. అతన్ని కట్టడి చేసేందుకు రాజస్థాన్ బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తొలి బంతి నుంచే ఇషాన్ తన మార్క్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. వరుస ఫోర్లు, సిక్సర్లతో కనువిందు చేశాడు. రానున్న మ్యాచుల్లో కూడా ఇషాన్ ఇలాగే చెలరేగితే హైదరాబాద్‌కు ఎదురే ఉండదు. ఇక క్లాసెన్, నితీశ్ రెడ్డిలు కూడా దూకుడైన బ్యాటింగ్‌తో అలరించారు. కిందటి సీజన్‌లో ఈ ఇద్దరు అద్భుత బ్యాటింగ్‌తో జట్టుకు అండగా నిలిచారు. ఈసారి కూడా తొలి మ్యాచ్‌లోనే సత్తా చాటారు. ఇంతకుముందు అభిషేక్, హెడ్, క్లాసెన్, నితీశ్‌ల రూపంలో విధ్వంసక బ్యాటర్లు ఉండగా తాజాగా వీరి సరసన ఇషాన్ కిషన్ చేరాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఆడుతున్న ఏ జట్లులోనూ ఇంత మంది విధ్వంసక బ్యాటర్లు లేరు. దీంతో రానున్న మ్యాచుల్లో సన్‌రైజర్స్ బ్యాటర్లను ఆపడం ప్రత్యర్థి టీమ్ బౌలర్లకు చాలా కష్టమనే చెప్పాలి.


## అతనిపై వేటు.. లక్నోతో తలపడే సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు ఇదే!

ఐపీఎల్ 2025 సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గురువారం ఉప్పల్ మైదానం వేదికగా జరిగే మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే.పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ విధ్వంసకర శతకంతో చెలరేగగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ 286 పరుగుల రికార్డ్ స్కోర్ నమోదు చేసింది. ఇషాన్ కిషన్‌తో పాటు అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్ మెరుపులు మెరిపించడంతో అసాధారణ విజయాన్నందుకుంది. ఉప్పల్ వేదికగానే రెండో మ్యాచ్ జరగనుండటంతో ఈ సారి 300 స్కోర్ నమోదవుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.ఈ మ్యాచ్‌కు కూడా బ్యాటింగ్ పిచ్ తయారు చేయనుండటంతో మరోసారి పరుగుల వరద పారనుంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్.. ఈ సీజన్‌ను ఓటమితో ప్రారంభించింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో వైజాగ్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో లక్నో వికెట్ తేడాతో ఓటమిపాలైంది. సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్‌ను చేజార్చుకుంది. ఈ మ్యాచ్‌లో ఓడినా.. లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటింగ్ లైనప్ భీకరంగానే ఉంది. మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. బౌలర్లు లయ అందుకుంటే ఆ జట్టుకు తిరుగుండదు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్-లక్నో పోరు హోరాహోరీగా ఉండనుంది.ఈ మ్యాచ్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ విన్నింగ్ కాంబినేషన్‌నే కొనసాగించనుంది. తొలి మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ సమష్టి ప్రదర్శన చేసింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ అదరిపోయే ఆరంభాన్ని అందించగా.. ఇషాన్ కిషన్ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్ మెరుపులు మెరిపించారు. యువప్లేయర్ అనికేత్ వర్మ భారీ సిక్సర్‌తో ఆకట్టుకున్నా అభినవ్ మనోహర్ విఫలమయ్యాడు.బౌలింగ్ విభాగంలో షమీ, సిమర్జీత్ సింగ్, ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్ రాణించారు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడమ్ జంపా పర్వాలేదనిపించాడు. పిచ్ కండిషన్స్ మారితే తప్పా సన్‌రైజర్స్ తుది జట్టులో మార్పు జరిగే అవకాశం లేదు. రాహుల్ చాహర్ ఆడించాలనుకుంటే యువ ప్లేయర్ అనికేత్ వర్మపై వేటు పడుతుంది. అంతే తప్పా మిగతా లైనప్‌లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చు.ఐపీఎల్ 2025లో ఫైనల్‌కు చేరే జట్లు ఇవే: శిఖర్ ధావన్ "ఐపీఎల్ 2025లో ఫైనల్‌కు చేరే జట్లు ఇవే: శిఖర్ ధావన్ "సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు(అంచనా): అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్, సిమర్జిత్ సింగ్, మహమ్మద్ షమీ




## రిషబ్ పంత్‌కు సంజీవ్ గోయెంకా స్ట్రాంగ్ వార్నింగ్!

సోమవారం రాత్రి ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఒక వికెట్ తేడాతో ఓటమి పాలైంది. మ్యాచ్ పూర్తిగా లక్నో చేతుల్లోనే ఉంది.. కానీ ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు అశుతోష్ శర్మ విస్పోటక బ్యాటింగ్ ముందు లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు తేలిపోయారు. ఢిల్లీ తరఫున చివరి ఓవర్ లో అశుతోష్ శర్మ సిక్సర్ కొట్టి ఢిల్లీని గెలిపించాడు. లక్నో ఓటమి అనంతరం ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకా కెప్టెన్ రిషబ్ పంత్ తో కలిసి మైదానంలో కనిపించాడు. వారితో పాటు లక్నో కోచ్ జస్టిస్ లాంగర్ కూడా అక్కడ కనిపించాడు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో రిషబ్ పంత్ కు సంజీవ్ గోయెంకా వార్నింగ్ ఇచ్చినట్లు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. పంత్-గోయెంకా ఫోటోలు పెట్టి రిషబ్ పంత్ కు స్టార్ట్ అయ్యిందంటూ ట్రోల్స్, మీమ్స్ చేస్తున్నారు. లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా దగ్గరకు ఏ కెప్టెన్ వెళ్లినా అవమానం ఎదుర్కొంటారని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో రిషబ్ పంత్ లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకాకు ఏదో వివరిస్తున్నట్లు కనిపిస్తోంది. వీడియోలో రిషబ్ పంత్ సీరియస్ నెస్ చూస్తుంటే సంజీవ్ గోయెంకా జట్టు ప్రదర్శన పట్ల పెద్దగా సంతోషంగా లేదని అనిపిస్తోంది. అయితే లక్నో ఓటమి తర్వాత సంజీవ్ గోయెంకా మైదానంలోకి వచ్చి కెప్టెన్‌తో మాట్లాడటం ఇదే మొదటిసారి కాదు.ఐపీఎల్ 2024లో సంజీవ్ గోయెంకా అప్పటి లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్ మీద ప్రవర్తించిన తీరు అందరికీ తెలిసిందే. గతేడాది సీజన్ లో మ్యాచ్ ఓడిన తర్వాత కేఎల్ రాహుల్ ను పిలిచి దురుసుగా మాట్లాడిన విషయం అందరికీ గుర్తుండిపోయింది. ఆ తర్వాత లక్నో జట్టు నుంచి బయటకు వచ్చిన రాహుల్.. ఢిల్లీలో కెప్టెన్సీ అవకాశం వచ్చిన తీసుకోవడానికి ఒప్పుకోలేదు. దీనిన బట్టి చూస్తే సంజీవ్ ప్రభావం కేఎల్ రాహుల్ పై ఎంతలా పడిందో తెలుస్తోంది.




# నితిన్ 'రాబిన్ హుడ్' సెన్సార్ టాక్.. ఇది మ్యాటర్!




యూత్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న 'రాబిన్ హుడ్' మూవీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయిపోయింది. నితిన్, శ్రీలీల జంటగా తెరకెక్కిన ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహించాడు. 'భీష్మ' సినిమా తర్వాత వీరి కాంబినేషన్‌లో వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా ట్రైలర్, టీజర్, సాంగ్స్ అన్నీ సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడంతో ఈ సినిమా మీద హై బజ్ క్రియేట్ అయింది. ప్రమోషన్స్ పరంగా ఈసారి మూవీ టీమ్ కొత్త స్ట్రాటజీ ఎంచుకుంది. అంతర్జాతీయ క్రికెటర్ డేవిడ్ వార్నర్‌ను సినిమాలో గెస్ట్ రోల్‌లో చూపిస్తూ, ఓ ప్రత్యేక లుక్, చిన్న క్లిప్ ద్వారా సినిమాకు ఫుల్ అటెన్షన్ తెచ్చారు. ట్రైలర్ రిలీజ్ సమయంలోనూ వార్నర్ హాజరై సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఇదే అంశాన్ని క్యాష్ చేసుకునేలా ప్రమోషన్ ప్లాన్ చేశారు. క్రికెట్ ఫ్యాన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకునేలా ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు జ/ం సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాదు, ఈ సినిమా రన్ టైమ్ రెండు గంటల 36 నిమిషాలు ఉండగా, కమర్షియల్ ఎంటర్టైనర్‌కు ఇది బాగా సరిపోతుందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సార్ టాక్ ప్రకారం ఫస్ట్ హాఫ్ లో హై వోల్టేజ్ సీన్స్ తో, కామెడీ ప్రధానంగా ఉండగా, రెండో భాగంలో టర్నింగ్ పాయింట్స్, ట్విస్ట్‌లు ప్రేక్షకులను బాగా ఎంగేజ్ చేస్తాయని తెలుస్తోంది. నితిన్, వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్‌ల మధ్య వచ్చే కామెడీ ఎపిసోడ్‌లు ఆడియన్స్‌ని థియేటర్‌లో ఓ పక్క నవ్విస్తూ మరో పక్క మాస్ ఫీల్ ఇస్తాయని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉండనుందని ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. నితిన్ క్యారెక్టర్‌లో వేరియేషన్స్, గెటప్స్, ఎమోషన్స్, యాక్షన్, కామెడీ అన్నీ సమపాళ్లలో ఉండటంతో ఓ పక్క కమర్షియల్ సటిస్ఫాక్షన్, మరోపక్క ఫ్రెష్‌నెస్ ఉంటుందని అంటున్నారు. ఇక డేవిడ్ వార్నర్ ఎంట్రీ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అతను వచ్చే సన్నివేశం కాస్త అనూహ్యంగా ఉండి, ప్రేక్షకుల్లో అలర్ట్ క్రియేట్ చేసేలా ఉంటుందని టాక్. అలాగే శ్రీలీల ఈ సినిమాలో చేసిన పాత్ర, డాన్స్‌లు, కామెడీ టైమింగ్ మరోసారి ఆమె టాలెంట్‌ను హైలైట్ చేస్తాయని సమాచారం. జివి ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకి మరింత బలంగా నిలుస్తుందట. ఇప్పటికే విడుదలైన పాటలు యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌తో ట్రెండ్ అవుతున్నాయి. మొత్తంగా సెన్సార్ టాక్, ఇండస్ట్రీలో ఉన్న బజ్ ప్రకారం చూస్తే 'రాబిన్ హుడ్' సినిమా నితిన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచే అవకాశాలున్నాయన్న చర్చ బలంగా సాగుతోంది. మార్చి 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమా ఓపెనింగ్స్ మొదలుకొని, వసూళ్ల వరకూ ఓ రికార్డు బ్రేకింగ్ రన్‌కి సిద్ధంగా ఉందని స్పష్టమవుతోంది.



# శిష్యుడిని గురూజీ అంత భయపెట్టేస్తే ఎలా!

స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇండస్ట్రీ శిష్యులు ఎవరు? అన్నది ఇంత వరకూ పెద్దగా హైలైట్ అవ్వలేదు. గురూజీ వద్ద పనిచేసి బయటకొచ్చి డైరెక్టర్లగా ఫేమస్ అయింది కనిపించలేదు. చాలా మంది తమ గురువు ఎవరు? అంటే పూరి జగన్నాథ్ పేరో...సుకమార్ పేరో చెబుతారు తప్ప త్రివిక్రమ్..రాజమౌళి పేర్లు మాత్రం పెద్దగా ఎవరూ చెప్పరు. ఇండస్ట్రీలో ఇది సహజమే. అయితే నేను గురూజీ శిష్యుడినే అంటూ ఓ ఫేమస్ డైరెక్టర్ వెలుగులోకి రావడం విశేషం. అతడే వెంకీ కుడుముల. 'ఛలో' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వెంకీ కి ఇంత వరకూ ఫెయిల్యూర్ లేదు. చేసిన సినిమాలన్నీ మంచి విజయం సాధించాయి. కొత్త కాన్సెప్ట్ తో పాటు దాన్ని కమర్శియలైజ్ చేయడంలో తన ట్యాలెంట్ చూపిస్తాడు. అందుకే సక్సెస్ అయ్యాడు. 'రాబిన్ హుడ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్దంగా ఉన్నాడు. అయితే ఇతడి కథల్లో..మాటల్లో కాస్త త్రివిక్రమ్ ఫ్లేవర్ కనిపిస్తుంది. అతడి ప్రభావం కొంత వరకూ ఉందని చాలా మందికి అనిపిస్తుంది. మరి ఇదెలా సాధ్యం అంటే? త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన 'అఆ' సిని మాకి వెంకీ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసిన విషయాన్ని వెంకీ రివీల్ చేసాడు. ఆ సమయంలో త్రివిక్రమ్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నట్లు తెలిపాడు. అప్పటి నుంచి ఆయన తన గురువుగా మారారన్నారు. అప్పుడప్పుడు కలుస్తారట. అలా కలిసిన సమయంలో సినిమాలు ఎంత వరకూ వచ్చాయి? తప్ప కథల గురించి ఎప్పుడూ మాట్లాడుకోలేదుట. ఆయన దగ్గరకు వెళ్లాలంటే వెంకీకి కాళ్లు ఒణుకుతాయట. చిన్న ప్పుడు స్కూల్ టీచర్ దగ్గరకు హోంవర్క్ తీసెకెళ్లేటప్పుడు ఎలా భయపడతామో అదే భయం త్రివిక్రమ్ ని కలిసినప్పుడు కలుగుతుందన్నాడు. ఆయన ముందు కథ చెప్పాలంటే టెర్రర్ అన్నాడు.



# శ్రీలీల ఊర మాస్.. వాంగోబెట్టి వేస్తుంది!



టాలీవుడ్ డాల్ శ్రీలీల ఆన్ స్క్రీన్ అప్పిరియన్సే కాదు ఆఫ్ స్క్రీన్ అప్పిరియన్స్ అంతే అట్రాక్టివ్ గా ఉంటుంది. అమ్మడి చలాకీతనానికే బోలెడంత ఫాలోయింగ్ ఉంది. రష్మికా మందన్నా తర్వాత శ్రీలీల ఎనర్జీ, యాక్టివ్ నెస్ గురించే యువతలో అనునిత్యం చర్చ. శ్రీలీల తెలుగు అమ్మాయి కావడం అమ్మడికి మరింత కలిసొస్తుంది. తెలుగు ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా అప్పుడప్పుడు ఊర మాస్ పంచ్ లు కూడా వదలుతుంటుంది. తాజాగా అమ్మడు మరోసారి అలాంటి పంచ్ తో కుర్రా ళ్లను ఆకట్టుకుంటుంది. ఓ ఈవెంట్ లో చదువుకునే సమయంలో ఎప్పుడైనా చిట్టీలు పెట్టారా? అంటే అలాంటివి చేస్తే అమ్మ వాంగో బెట్టి వాయించేస్తుందని కిలా కిలా నవ్వేసింది. దీంతో స్టేజ్ కిందనున్న కుర్రకారు కూడా ఒక్కసారిగా కిర్రెక్కి బోయారు. ఒక్కసారిగా ఈలలు ...కేకలు వేస్తూ మరింత జోష్ నింపారు. ఇలాంటి చలోక్తులు శ్రీలీలకు బాగా అలవాటైన పనే. ఎంతైనా తెలుగు పిల్ల కదా. శ్రీలీల మామ్ తో ఉండే విధానం గురించి చెప్పాల్సిన పనిలేదు. కూతురంటే అమితమైన గారం ఆ తల్లికి. శ్రీలీల హీరోయిన్ అయిన తర్వాత మామ్ కూడా ఎక్కువగా కనిపిస్తుంది. కుమార్తెతో పాటు తల్లి కూడా అప్పుడప్పుడు సినిమా ఈవెంట్లకు హాజరవుతున్నారు. శ్రీలీలను హీరోయిన్ గా చూడాలన్నది మామ్ కల. అందుకే చిన్ననాటి నుంచి డాన్సింగ్ లో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. చదువును కూడా ఏ మాత్రం అశ్రద్ద చేయలేదు. తల్లి పెద్ద డాక్టర్ కావడంతో కుమార్తెను కూడా డాక్టర్ చదవించింది. బెంగుళూరులో సొంత ఆసుపత్రులున్నాయి. కన్నడ సెలబ్రిటీలు ఎక్కువగా అదే ఆసుపత్రికి వెళ్తుంటారు.




# మెగాస్టార్ తో సినిమా షాక్ ఇచ్చిన వెంకీ కుడుముల!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో ఓ చిత్రానికి సన్నాహాలు జరిగిన సంగతి తెలిసిందే. చిరంజీవికి వెంకీ స్టోరి వినిపించడం నచ్చడంతో ఆయన ఒకే చేయడం జరిగింది. దీంతో మెగాస్టార్ తదుపరి చిత్రం 157 లేదా 158వ చిత్రం వెంకీదే అవుతుందని వెలుగులోకి వచ్చింది. అప్పటికి రేసులో అనీల్ రావిపూడి లేడు. శ్రీకాంత్ ఓదెల కూడా లేడు. అయితే వాళ్లిద్దరు ఎంటర్ అయిన తర్వాత వెంకీ ప్రాజెక్ట్ గురించి మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. 157వ చిత్రంగా అనీల్ చిత్రం పట్టాలెక్కు తుందని...158 గా శ్రీకాంత్ ప్రాజెక్ట్ ఫైనల్ అయింది. మరి వెంకీ పరిస్థితి ఏంటి? అంటే ఆయన నెంబర్ 159 అంటే? అసలు నెంబరే లేదు అన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా వెంకీ కుడుముల రివీల్ చేసారు. ప్రస్తుతం వెంకీ కుడుమల నితిన్ హీరోగా 'రాబిన్ హుడ్' చిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఈ నెల 28న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగానే మెగా ప్రాజెక్ట్ గురించిన విషయాలు పంచుకున్నారు. 'భీష్మ తర్వాత చిరంజీవితో తీయాలని ఓ కథ రాసాను. కథా ఆలోచన గురించి ఆయనకి చెప్పినప్పుడు బాగా నచ్చింది. చిరంజీవి అభిమానిని నేను. దీంతో ఆయనతో సినిమా అంటే అద్భుతంగా ఉండాలని చాలా అంశాల్ని జోడించి చాలా సమయం తీసుకుని స్క్రిప్ట్ సిద్దం చేసాను. కానీ ఆ కథలో ఆయనకి ఎక్కడో అసంతృప్తి కలిగింది. దాంతో మరో కథ రాసుకుని వస్తానని చెప్పాను. ఆ తర్వాత మళ్లీ ఆయన్ని కలవలేదు' అన్నారు. అలా ఆ ప్రాజెక్ట్ రద్దయినట్లు తెలుస్తోంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**